
బాలిక తల్లిని ఓదార్చుతున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ


అంగడివీధిలో ఉన్న బ్రాందీషాపులో సిట్టింగ్

> జగన్ హయాంలో దుర్వినియోగమైన ఎక్సైజ్ డిపార్ట్‌మెంటుకు చంద్రబాబు మళ్లీ జీవం పోశారు. ఎన్‌ఫోర్స్‌మెంటు, స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశారు. అయినా సరే.. బ్రాందీషాపుల వద్దనే అనధికారికంగా పర్మిట్ రూములను ఏర్పాటు చేసి బార్లను తలదన్నేలా మద్యాన్ని తాగిస్తున్నారు. మామూళ్లకు కక్కుర్తి పడి అటు ఎక్సైజ్, ఇటు పోలీసుశాఖ పట్టించుకోక పోవడంతో బ్రాందీషాపులన్నీ బార్లను తలపిస్తున్నాయి.



అన్నీ బార్లే..!

● బ్రాంది షాపుల వద్దనే సిట్టింగ్ ● కళ్లు మూసుకున్న ఎక్సైజ్, పోలీసు



(కడప-ఆంధ్రజ్యోతి): చంద్రబాబు ప్రభుత్వం నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చి ప్రైవేటు వ్యాపారుల ద్వారా విక్రయిస్తోంది. జగన్ హయాంలో దాదాపు ఐదేళ్ల పనికిరాని మద్యాన్ని తాగిన మందుబాబులు చంద్రబాబు తీసుకువచ్చిన నూతన మద్యం పాలసీతో ఖుషీ అయ్యారు. మద్యం విక్రయాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బ్రాంది షాపుల వద్ద కేవలం మందు కొనుగోలు చేసుకుని ఇంట్లోనో, బయట ఎక్కడో తాగాలి తప్ప.. షాపు వద్ద తాగకూడదు. అయితే ఇవేవీ బ్రాందీషాపులు పాటించడం లేదు. షాపులవద్దే సిట్టింగ్ ఏర్పాట్లు చేసినిబంధనలు తుంగలో తొక్కారు.

ఇవీ ఆదేశాలు..

మద్యం షాపులు ఉదయం 10గంటల నుంచి రాత్రి 10 వరకు, బార్లు ఉదయం11 నుంచి రాత్రి 11గంటల వరకు విక్రయాలు సాగించాలి. ఉల్లంఘనకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం వెల్లడించింది. అంతేకాదు.. ప్రతిరోజూ బ్రాందిషాపులు, బార్లు తెరిచే ముందు, క్లోజ్ చేసేటప్పుడు ఫొటోలు తీసి వాటిని రికార్డు చేసి పంపాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇక మద్యంషాపుల్లో మందు కొనుగోలు చేసి ఇంటికి వెళ్లి తాగాల్సి ఉంది. ఇలా నిఘా పెట్టి పనివేళలపై తనిఖీలు నిర్వహించి షాపుల వద్ద తాగకుండా చూడాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఫోటోలు తీసే పనిని ఎక్సైజ్ శాఖకు కట్టబెట్టారు.

జరుగుతోంది ఇదీ..

జిల్లాలో 151 బ్రాందీషాపులున్నాయి. ఇక్కడ ప్రతిరోజూ ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు కేవలం మద్యం మాత్రమే విక్రయించాలి. అది కూడా ఎమ్మార్పీ ధరలకే. అయితే జిల్లాలో అందుకు విరుద్ధంగా సాగుతోంది. కడప, కమలాపురం, జమ్మలమడుగు, పులివెందుల, వేంపల్లె, ప్రొద్దుటూరు, మైదుకూరు, బద్వేలు, పోరుమామిళ్లలో బార్లున్నాయి. ఇక్కడ బ్రాందీషాపులూ ఉన్నాయి. మిగతా మండలాల్లో బ్రాందీషాపులు మాత్రమే ఉన్నాయి. బార్లలో ఉదయం 11 నుంచి రాత్రి 11 వరకు మద్యం అమ్మకాలు, సిట్టింగ్ చేయవచ్చు. బ్రాందీషాపుల్లో మాత్రం కేవలం అమ్మాలి. అయితే జిల్లాలో బ్రాందీషాపులన్నీ బార్లను తలపిస్తున్నాయి.

పర్మిట్‌లేకున్నా ఇష్టారాజ్యంగా ప్రత్యేక షెడ్లు వేసి అమ్ముతున్నారు.

కళ్లు మూసుకున్న ఎక్సైజ్, పోలీసు

బ్రాందీషాపులు బార్లలా మారినప్పటికీ ఎక్సైజ్‌శాఖ, పోలీసు శాఖ కళ్లు మూసుకున్నాయి. ఎక్సైజ్‌శాఖలో మద్యం అమ్మకాలను పర్యవేక్షించేందుకు ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంటు, టాస్క్‌ఫోర్స్ ఉన్నాయి. ఇవన్నీ మద్యంషాపుల ప్రారంభ వేళలు, క్లోజింగ్ వేళలు, అక్కడ తాగకుండా చూడడం, మద్యం లూజు విక్రయాలు లేకుండా చూడాలి. మద్యంషాపుల వద్ద తాగకుండా పోలీసులు చూసుకోవాలి. అయితే ఈ బ్యాచ్ అంతా బ్రాందీషాపులకు దాసోహమయ్యారు. ఇష్టారాజ్యంగా షాపుల వద్దనే అమ్ముతున్నా చర్యలు లేవు. మారుమూల గ్రామాల్లోనో మండలాల్లోని బ్రాందీషాపుల్లోనో తాగిస్తున్నారంటే అటు ఎక్సైజ్, ఇటు పోలీసుశాఖకు తెలియలేదని అనుకోవచ్చు. జిల్లా కేంద్రమైన కడపలోనే షాపులవద్ద తాపిస్తున్నారు.

కడప ఆర్టీసీ బస్టాండు వద్ద చెన్నైషాపింగ్ మాల్ పక్కన రైల్వేస్టేషన్ రోడ్డులో, పాతబస్టాండులో ఉన్న బ్రాందీషాపులు, వైజంక్షన్ నుంచి అప్సర వెళ్లే రోడ్డు, అప్సర టు అన్నమయ్యసర్కిల్, బిల్టప్, వినాయకనగర్, అంగడివీధి, రాజంపేట రోడ్డులోని పునీత్‌బార్ సమీపంలో, ఇర్కాన్ సర్కిల్.. ఇలా జిల్లా హెడ్‌క్వార్టరులోని అన్ని బ్రాందీషాపుల వద్దా అడ్డగోలుగా తాపిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. చంద్రబాబు సర్కారు ఆదాయం తగ్గినా సరే నాణ్యమైన మద్యం అమ్ముతున్నారు. అయితే అధికారులు మాత్రం బ్రాందీషాపుల వద్ద డబ్బులు తీసుకుని నిబంధనలు ఉల్లంఘించి చంద్రబాబు ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారు. ఇప్పటికైనా దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

అతడో మానవమృగం

● బాధితులకు అండగా ఉంటాం
● రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ

ప్రొద్దుటూరు రూరల్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మూడేళ్ల చిన్నారిని చిదిమివేసి విగతజీవిగా మార్చి పొదల్లో పడవేసిన వ్యక్తి మనిషి కాదని అతడో మానవమృగమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. గత నెల 23వ తేదీన మైలవరం మండలం ఎ.కంబాలదిన్నె గ్రామంలో మూడేళ్ల చిన్నారిపై కె.రహమతుల్లా అత్యాచారానికి పాల్పడి ఆపై హత్య చేసిన సంఘటన తెలిసిందే. నిందితుడు ఈనెల 4వ తేదీన మైలవరం జలాశయంలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం ప్రొద్దుటూరులో నివాసం ఉంటున్న చిన్నారి కుటుంబ సభ్యులను రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ పరామర్శించారు. చిన్నారి తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వం తరుపున తాము అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యం నింపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడేళ్ల చిన్నారిపై జరిగిన అఘాయిత్యం, ఆపై చోటు చేసుకున్న హత్య రాష్ట్రాన్ని కలచి వేసిందన్నారు. చిన్నారి ఫొటోలను చూస్తుంటే.. ఆ కుటుంబాన్ని ఎలా ఓదార్చాలి, ఏం ధైర్యం నింపాలో అర్థం కావడంలేదన్నారు. నిందితుడు తనంతట తాను శిక్షించుకున్నా.. న్యాయస్థానాలు శిక్షించినా బాధితులకు జరిగిన నష్టాన్ని పూడ్చలేమని పాపను తిరిగి తీసుకురాలేమని అన్నారు. సమాజంలో ఎలా బతకాలి, ఒకరినొకరు ఎలా గౌరవించుకోవాలి, నైతిక విలువలు, మానవత్వం తదితర అంశాలను విద్యతోపాటు పాఠశాలస్థాయి నుంచి పిల్లలకు నేర్పాలన్నారు. ఐసీడీఎస్ పీడీ శ్రీలక్ష్మి మాట్లాడుతూ బాధితులకు సుమారు నాలుగున్నర లక్ష చెక్కు అందించామని, త్వరలో మరో చెక్కు అందించనున్నామని చెప్పారు.

కళ్లెదుటే కదులాడుతోంది

వచ్చీరాని మాటలతో పలకరిస్తూ నిత్యం తనతో ఉండే కూతురు ఇప్పటికీ కళ్ల ఎదుట కదులాడుతోందని తల్లి కన్నీటి పర్యంతమయ్యారు. పరామర్శించడానికి వచ్చిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ ఎదుట బాధిత తల్లి తమ కూతురు జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భోరున విలపించారు. తనకు తల్లిదండ్రులు లేరని, తన బిడ్డలే తనకు సర్వమని, అల్లారు ముద్దుగా పెంచుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాయపాటి శైలజ వారిని ఓదార్చి ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో ఐసీపీఎస్ డీసీటీవో సుభాష్, డీఎస్పీ భావన, తహసీల్దారు గంగయ్య, రూరల్ పోలీసు స్టేషన్ ఎస్‌ఐ రాజు, ఐసీడీఎస్ రూరల్ సీడీపీవో అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల బడిబాట


మున్సిపల్ హైస్కూల్‌లో ప్రార్థన చేస్తున్న విద్యార్థులు

కడప ఎడ్యుకేషన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): వేసవి సెలవుల్లో ఎతో ఆనందంగా సంతోషంగా గడిపిన విద్యార్థులు ఆటపాటలకు సెలవు ప్రకటించి బడిబాట పట్టారు. ఎంతో ఉత్సాహంతో కొత్త తరగతి గదిలో ప్రవేశించారు. కొత్త పుస్తకాలను చూసుకుని ఆనందించారు. గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్యాలకు సబంధించిన పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. తొలిరోజు ఎక్కువ శాతం మందే హాజరయ్యారు. తొలిరోజు విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసే నోటుబుక్కులు, యూనిఫాం అందజేశారు. అయితే విద్యార్థి కిట్లు పూర్తిస్థాయిలో రానందున వాటిని సరఫరా చేయలేదు.

వైసీపీ క్యాడరంతా కాంగ్రెస్‌దే

● కలుపుకొని పార్టీని బలోపేతం చేయాలి
● కాంగ్రెస్ నేతల సమావేశంలో వైఎస్ షర్మిల


మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

కడప కలెక్టరేట్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వైసీపీ క్యాడరంతా కాంగ్రెస్‌దే అని, వారందరినీ కలుపుకొని పార్టీ పూర్వ వైభవానికి పాటు పడాలని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం కడపలోని ఐఎంఏ హాలులో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఇన్‌చార్జులు, జిల్లా, రాష్ట్ర, మండల నాయకులు, అనుబంధ సంఘాల ముఖ్య నేతలతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. రాష్ట్రంలో, జిల్లాలో వైసీపీలో ఉన్న నాయకులు, కార్యకర్తలంతా కాంగ్రెస్ నుంచి వెళ్లిన వారే అన్నారు. వారందరూ తిరిరి కాంగ్రెస్‌లోకి వచ్చేలా నేతలు కృషి చేయాలన్నారు. పేద, దళిత, మైనార్టీ, బడుగు వర్గాలతో పాటు అన్ని వర్గాలకు సమన్యాయం చేయగల పార్టీ కాంగ్రెస్ అన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కూటమి సర్కారు ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలన్నారు. భవిష్యత్తు అంతా కాంగ్రెస్‌దే అన్నారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలపై కార్యక్రమాలు చేపట్టడం ద్వారానే కాంగ్రెస్‌కు పూర్వ వైభవం ఖాయమన్నారు. ఇక మీదట ప్రతి రెండు నెలలకు ఒకసారి జిల్లాను సందర్శించి, పార్టీ అభివృద్ధిపై సమీక్షిస్తానన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి, ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి గణేశ్‌యాదవ్, జిల్లా, రాష్ట్ర, నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ నాయకులు షర్మిల నాయకత్వానికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈకార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి అలీఖాన్, నియోజక వర్గ కో-ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

● ఏడాది సంబరం


కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం టీడీపీ నేతలు, కార్యకర్తలు కడపలో భారీ కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

కడప ఎడ్యుకేషన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. జిల్లాలో 87శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రంలో జిల్లాకు ఆరో స్థానం లభించింది. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 5,288 మంది విద్యార్థులు హాజరుకాగా 4,635 మంది (87శాతం) ఉత్తీర్ణత సాధించారు.

డీఐఈఓగా వెంకటేశ్వర్లు

కడప ఎడ్యుకేషన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (డీఐఈఓ)గా టీఎన్‌వీవీ వెంకటేశ్వర్లును నియమిస్తూ ప్రభుత్వ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు విడుదల చేశారు. గురువారం కడపనగరంలోని ఆర్ఐఓ కార్యాలయంలో ఉన్న డీఐఈఓ చాంబర్‌లో వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. ఈయన తూర్పుగోదావరి జిల్లా మురుమండ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డీఐఈఓగా ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన సత్యనారాయణరెడ్డి మే 31వ తేదీన పదవీ విరమణ చేశారు. డీఐఈఓగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లుకు ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు జి.రామకృష్ణారెడ్డి, సంయుక్త కార్యదర్శి వి.రవీంద్రరెడ్డి, ట్రెజరర్ టి.రమణయ్య కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

వ్యవసాయశాఖ జిల్లా అధికారిగా చంద్రానాయక్ బాధ్యతలు


చంద్రానాయక్


కడప రూరల్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): వ్యవసాయశాఖ జిల్లా అధికారిగా గురువారం చంద్రానాయక్ బాధ్యతలు చేపట్టారు. ఈయన అన్నమయ్య జిల్లా వ్యవసాయశాఖ అధికారిగా పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా లో వ్యవసాయ రంగాన్ని మరింతగా అభివృద్ధి పరిచి తద్వారా ప్రభుత్వ లక్ష్యసాధనకు పాటుపడతామన్నారు.

డీసీవోగా వెంకటసుబ్బయ్య బాధ్యతలు

సహకారశాఖ జిల్లా అధికారిగా వెంకటసుబ్బయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన నంద్యాల జిల్లా నుంచి ఇక్కడకి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు జిల్లాలో మెప్మా పీడీగా పనిచేసిన అనుభం ఉందన్నారు. జిల్లాలో సహకార సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి మరింతగా పటిష్టపరుస్తామన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

● జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరనాయుడు


శిల్పారామంలో యోగాసనాలు వేస్తున్న దృశ్యం

కడప స్పోర్ట్స్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): యోగా మన జీవితంలో ఒక భాగంగా మారితే సంపూర్ణ ఆరోగ్యం స్వంతం అవుతుందని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరనాయుడు అన్నారు. యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా గురువారం కడప శిల్పారామంలో కడప నగర పాలకసంస్థ, జిల్లా పర్యాటకశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నగర ప్రజలు, అన్ని శాఖల అధికారులతో యోగా మాస్టర్ ట్రైనర్స్ యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్వో హాజరై యోగాసనాలు వేసి అందరిల స్ఫూర్తి నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ యోగా కార్యక్రమానికి విశేష స్పందన లభించిందన్నారు. యోగా సాధనతో మానసిక సమస్యలు, శారీరక రుగ్మతల నుంచి విముక్తి లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాసనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. యోగాసనాలు వేయడం ద్వారా క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర అదనపు మునిసిపల్ కమిషనర్ రాకేష్‌చంద్, జిల్లా పర్యాటక అధికారి సురేశ్‌కుమార్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్‌కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రంగస్వామి, డీఎస్‌డీఓ జగన్నాథరెడ్డి, ఆయుష్ నోడల్ అధికారులు, పలువురు ఉద్యోగులు, ఎన్‌జీవో ప్రతినిధులు, మహిళాసంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఆదాయం పెంపునకు చర్యలేవీ!

● పన్ను డిమాండ్‌లో 20 శాతం పెంపునకు ప్రభుత్వ ఆదేశాలు
● 15 వరకు గడువు
● 5 శాతం మాత్రమే పూర్తి


ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయం

ప్రొద్దుటూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీల్లో ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పించడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించడం, పారిశుధ్య నిర్వహణ మెరుగు పరచడం చాలా కీలకమైనవి. మున్సిపాలిటీల్లో పార్కులు అభివృద్ధి పరచడంతో పాటు విశాలమైన రోడ్లు, డ్రైన్లు ఏర్పాటు కావాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గ్రాంట్‌లను నమ్ముకోకుండా స్వయం సమృద్ధిగా మారాలని రాష్ట్ర ప్రభుత్వం సూచిస్తోంది. అందులో భాగంగా ప్రతి మున్సిపాలిటీ తమ జనాభా, హౌస్ హోల్డ్స్‌ను బట్టి పన్నుల రాబడిని పెంచుకోవాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశించింది. ముఖ్యంగా ఉన్న పన్ను డిమాండ్‌లో 20శాతం అదనంగా పెంచాలని.. ప్రజల మీద భారం వేయకుండా ఇంటి పన్నులు పెంచకుండానే ఆదాయాన్ని పెంచుకునేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఇందుకోసం స్పెషల్ డ్రైవ్ పెట్టి జూన్ 15 లోపు 20 శాతం అదనంగా ఆదాయం పెంచుకునే చర్యలు పూర్తి కావాలని తెలిపింది.

డిమాండ్‌పై 20 శాతం పన్ను పెంపు

ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో ఇంటిపన్ను అసెస్‌మెంట్లు 34,367 ఉన్నాయి. ఈ అసెస్ మెంట్లకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి కరెంట్ డిమాండ్ రూ.22.4 కోట్లు ఉంది. ఈ డిమాండ్‌పై 20 శాతం అదనంగా ఆదాయం పెంచాలి. అంటే దాదాపు రూ.4.5 కోట్లు పెంచాల్సి ఉంటుంది. మరో మూడు రోజుల్లో పన్ను పెంపునకు గడువు ముగియనుంది. కానీ నేటికి 5 శాతం పైన మాత్రమే మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది పెంచగలిగారు. ఇంకా 15 శాతం పన్ను డిమాండ్ పెంచాల్సి ఉంది.

అదనపు అంతస్తులకు పన్ను విధింపు

ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో ఇప్పటి వరకు 200 వరకు పన్నులు వేయని ఇళ్లను, వాణిజ్య గదులను గుర్తించినట్లు సమాచారం. మున్సిపాలిటీ పరిధిలో గతంలో ఒక ఫ్లోర్ మాత్రమే కట్టుకుని ఆ తరువాత కట్టిన అదనపు ఫ్లోర్‌లకు అడిషనల్ ఆల్ట్రేషన్ కింద పన్నులు విధించాల్సి ఉంటుంది. ఇలాంటివి ఇప్పటి వరకు 500 వరకు సచివాలయ సిబ్బంది గుర్తించినట్లు వెల్లడిస్తున్నారు. వాటికి అడిషన్ ఆల్ట్రేషన్ కింద ఇప్పటి వరకు పన్నులు వేయలేదని సమాచారం. అలాగే.. రెసిడెన్షియల్‌గా ఉన్న ఇళ్లను కమర్షియల్‌గా మార్చిన వాటిని గుర్తించి కమర్షియల్ కింద పన్ను వేసి ఆదాయం సమకూర్చాల్సి ఉంది. అలాంటి వాటిని గుర్తించినా గతంలో రెవెన్యూ సిబ్బంది చేతివాటం కారణంగా కమర్షియల్ కిందకు రాలేదు.

ప్రత్యేక టీంలతో తనిఖీలు

జనాభా ఉండి హౌస్ హోల్డ్ ఉన్నా దానికి తగినట్లు పన్నుల డిమాండ్ లేని మున్సిపాలిటీలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మున్సిపల్ డైరెక్టర్‌ను మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆదేశించారు. ఇటీవల మహానాడుకు కడపకు వచ్చిన సందర్భంగా మంత్రినారాయణ మున్సిపల్ కమిషనర్లతో పన్ను డిమాండ్ పెంపుపై చర్చించారు. ఆ క్రమంలో బద్వేలు, జమ్మలమడుగు మున్సిపాలిటీల్లో పన్ను ఎందుకు తక్కువగా ఉందని మంత్రి ఆరా తీసి ఆరెండు మున్సిపాలిటీలకు ప్రత్యేక టీంలను వేసి ఇళ్లిళ్లు తిరిగి పన్నులు విధించి డిమాండ్ పెంచాలని ఆదేశించారు. దీంతో వారం రోజులుగా బద్వేలు, జమ్మలమడుగు మున్సిపాలిటీల్లో ప్రత్యేక టీం సర్వే చేస్తున్నారు. కాగా.. ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో పన్నుల పెంపు నత్తనడనక సాగడం గురించి కమిషనర్ మల్లికార్జునను వివరణ కోరగా.. సచివాలయ సిబ్బందిని టీంలుగా వేసి పన్ను వేయని ఇళ్లను, అదనపు పన్నువేయని అదనపు ఫ్లోర్‌లను గుర్తించి వీటికి అడిషనల్ ఆల్ట్రేషన్ కింద పన్నులు వేస్తామని అన్నారు. ఇప్పటి వరకు మొత్తం 497 అడిషన్ ఆల్ట్రేషన్ చేయవలసినవి, కొత్తగా పన్ను వేయాల్సినవి 193 వరకు గుర్తించామని అన్నారు. 15వ తేదీ నాటికి లక్ష్యం పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

కార్పొరేషన్‌లో నియంత పాలన

● సమావేశం మందిరం తాళాలు తీయాలని కోరినా..
● కమిషనర్ స్పందించకపోవడం దుర్మార్గం
● మేయర్ సురేశ్‌బాబు



కడప ఎర్రముక్కపల్లె, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): కార్పొరేషన్‌లో నియంత పాలన సాగుతోందని మేయర్ సురేశ్‌బాబు అన్నారు. కార్పొరేషన్ సమావేశ మందిరం తాళాలు రెండురోజుల్లో తీయాలని లేకుంటే మీడియా సమక్షంలో తామే తాళాలు తీస్తామని హెచ్చరించారు. తాళాలు తీయాలని తాను స్వయంగా కోరినా కమిషనర్ స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. గురువారం కార్పొరేషన్ కార్యాయంలోని తన చాంబర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు.. రాష్ట్రంలో దాదాపు అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను టీడీపీ అక్రమంగా కైవసం చేసుకుందన్నారు. కడప కార్పొరేషన్‌లో టీడీపీ కుయుక్తులు చెల్లక కుట్రరాజకీయాలకు తెరలేపిందన్నారు. కార్పొరేషన్‌లో సర్వసభ్య సమావేశం జరగాలంటే సమావేశ మందిరం తాళాలు వేసిఉన్నారని చెప్పారు. తాను స్వయంగా తాళాలు తీయాలని కమిషనర్‌ను అడిగినా స్పందించలేదని చెప్పారు. అన్ని డివిజన్లలో అధికారులు ప్రొటోకాల్ పాటించకుండా కూటమి ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. మహానాడు పేరుతో ఒక్క రూపాయి కూడా కార్పొరేషన్‌కు అడ్వర్‌టైజ్‌మెంట్ పన్ను రాలేదని చెప్పారు. కమిషనర్ ఒక నియంతలా పరిపాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కడప కార్పొరేషన్‌లో ఎమ్మెల్యేలకు కుర్చీలు వేసి గౌరవించిన విషయాన్ని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వంలో కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించామని చెప్పారు. అయితే కడప ఎమ్మెల్యే కార్పొరేటర్లను కించపరిచే విధంగా మాట్లాడారని అన్నారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. నిబంధనల ప్రకారంగా కుర్చీలు తీసివేశామని.. దానిని జీర్ణించుకోలేని కడప ఎమ్మెల్యే తనపై లేనిపోనివి సృష్టించి పదవీ చ్యుతిడిని చేయాలని చూస్తోందన్నారు. అయితే న్యాయం తనపక్షాన ఉందని, విజయం సాధించేవరకు పోరాడతానని స్పష్టం చేశారు.

అందని ఉపాధి బిల్లులు

- ఆర్థిక ఇబ్బందుల్లో కూలీలు
- రెండు నెలలుగా విడుదలకు నోచుకోని నిధులు
- బిల్లులు రాకపోవడంతో పనులకు వెళ్లని కూలీలు


రెడ్డివారిపల్లెలో ఉపాధి పని చేస్తున్న కూలీలు (ఫైల్)

గాలివీడు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఈ ప్రాంతం కరువు కాటకాలకు నిలయం. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి. ఒకప్పుడు వ్యవసాయమే జీవనాధారంగా ఉండే ఈ ప్రాంతంలో ప్రస్తుతం వ్యవసాయం మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఇక చేసేదేమీ లేక ప్రజలందరూ ప్రత్యామ్నాయ మార్గాలైన ఇతర పనులకు వెళ్లి జీవనం సాగిస్తున్నారు. అందులో ముఖ్యమైనది కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీ పథకం. ఈ పథకం ద్వారా కొంత మేర ప్రజల జీవనం సాగుతున్నది. అయితే గత రెండు నెలలుగా చేసిన ఉపాధి పనులకు బిల్లులు పడకపోవ డంతో కూలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందు లను ఎదుర్కొంటున్నారు. బిల్లులు ఎప్పుడు వస్తాయో తెలియక అప్పులు చేసి మరీ జీవనం కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి చేసిన పనులకు బిల్లులు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కూలీలు వేడుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే...

జాతీయ ఉపాధి హామీ పథకం కరువు కాటకాలతో పేద ప్రజలను ఆదుకోవడానికి ప్రవేశపెట్టింది. అందులో భాగంగా ప్రతి ఒక్కరికీ వంద రోజులు పని కల్పిస్తున్నారు. ప్రతిరోజు పనిచేసినందుకు ఒక్కొక్కరికి రూ.300 కూలీని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి ఆర్థిక సంవత్సరం అనగా ఏప్రిల్ నుంచి మార్చి వరకు ఎప్పుడైనా వంద రోజులు కూలీలకు పని కల్పించాలి. అయితే ముఖ్యంగా వేసవి కాలంలో ఇతర ఎలాంటి పనులు ఉండవు కాబట్టి ఏప్రిల్, మే, జూన్ నెలలో జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏప్రిల్ నెలలో ప్రతి గ్రామంలో ఉపాధి పనులు ప్రారంభమైతే గత రెండు నెలల నుంచి కూలీలు చేసిన పనులకు ఇంతవరకు బిల్లులు పడలేదు. మండలంలో 17 పంచాయతీలు కలవు. ప్రతి పంచాయతీలో వందల సంఖ్యలో కూలీలు పనులు చేస్తున్నారు. మండల వ్యాప్తంగా 15 వేలకు పైన జాబ్‌కార్డులు కలవు. ఏప్రిల్ నుంచి ప్రతిరోజు 6 వేల నుంచి 9 వేల వరకు కూలీలు పనిచేస్తున్నారు. ఇప్పటి వరకు ఒక లక్షకు పైన కూలీలు పనిదినాలు చేశారు. దాదాపుగా వీరందరికీ నాలుగు కోట్లకు పైగా డబ్బులు రావాల్సి ఉంది. కానీ ఇంతవరకు డబ్బులు విడుదల కాలేదు. ఇదిలా ఉంటే రెండు నెలలుగా డబ్బులు పడకపోవడంతో కూలీలు అందరూ అప్పులు చేసి కుటుంబాన్ని పోషించాల్సి వస్తున్నది. గత రెండు నెలలుగా డబ్బులు పడకపోవడంతో కూలీలు కొన్ని గ్రామాల్లో ఉపాధి పనులకు పోవడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి ఇప్పటి వరకు చేసిన పనులకు సంబంధించి కూలీల డబ్బులు విడుదల చేయాలని పలువురు కోరుతున్నారు.

త్వరలో కూలీల అకౌంట్‌లోకి డబ్బులు

- ఏపీవో హరిప్రసాద్

గత రెండు నెలలుగా కూలీలకు డబ్బులు పడని మాట నిజమే. కానీ తొందరలో చేసిన పనుల్లో అన్నింటికీ కూలిల అకౌం ట్‌లోకి డబ్బులు పడతాయి. కూలీలకు రావాల్సిన డబ్బులపైన ప్రభుత్వం తొందరలో విడుదల చేస్తున్నట్లు క్లారటీ కూడా ఇచ్చింది. కావున రెండు, మూడు రోజుల్లో కూలీలందరికీ డబ్బులు అందుతాయి.

రెండు నెలలుగా బిల్లులు పడలేదు

- రామిరెడ్డి, పూలుకుంట రెడ్డివారిపల్లె



ఈ సంవత్సరం ప్రారంభమైనప్పటి నుంచి ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు చేసిన ఉపాధి పనులకు బిల్లులు పడలేదు. నేను ప్రతిరోజు ఉపాధి పనులకు వెళుతున్నాను. తనతో పాటు మా కుటుంబంలో ఇంకా ముగ్గురం వెళుతున్నాము. మా కుటుంబానికి రూ.35 వేలకు పైగా రావాల్సి ఉంది. కావున ప్రభుత్వం స్పందించి ఉపాధి పనులకు సంబంధించి నిధులను విడుదల చేయాలి.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురికి గాయాలు

మదనపల్లె టౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె, పెద్ద మండ్యం మండలాల్లో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు గాయపడ్డారు. గురువారం మదనపల్లె మండలం రాయనచెరువు కురవపల్లెకు చెందిన గోవర్ధన్ ద్విచక్రవాహనంలో మదనపల్లెకు వెళుతుండగా సీటీఎం క్రాస్ రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో గోవర్ధన్ సహా ధనలక్ష్మి గాయపడింది. వీరిద్దరినీ చికిత్స నిమిత్తం మదనపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పెద్దమండ్యం మండల కలిచెర్లకు చెందిన సాంబశివ (18), శ్రీకాంత్ (18), రెడ్డిశేఖర్ (35), శివకుమార్ (14), మదనపల్లెకు చెందిన దుర్గ (20) గుర్రంకొండ టమోటా మార్కెట్‌లో కూలీలుగా పనిచేస్తున్నారు. వీరు ఐదుగురు ప్రయాణికుల ఆటోలో కలిచెర్ల నుంచి గుర్రంకొండ టమోటా మార్కెట్‌కు వెళుతుండగా మార్గమధ్యలోని తురకపల్లె ఘాట్ వద్ద ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలో ఐదుగురు గాయపడగా వీరిని మదనపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మదనపల్లె తాలూకా, పెద్దమండ్యం పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


ప్రమాదంలో మృతి చెందిన ఆరీఫుల్లా

పీలేరు రూరల్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పీలేరు-రాయచోటి జాతీయ రహదారిపై తిమ్మాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరీఫుల్లా (40) అనే వ్యక్తి మృతి చెందాడు. కలకడకు చెందిన ఆరీఫుల్లా ద్విచక్రవాహనంపై వెళుతుండగా తిమ్మాపురం వద్ద కారు ఢీకొనడంతో అదే సమయంలో వెళుతున్న ఐషర్ వాహనం కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద విషయం తెలుసుకున్న కేవీపల్లె ఎస్ఐ చిన్నరెడ్డెప్ప సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదంపై ఆరా తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై మృతుడి కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కేవీపల్లె ఎస్ఐ తెలిపారు.

సోలార్‌తో విద్యుత్ ఆదా

ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ రాజశేఖర్‌రెడ్డి


సదస్సులో మాట్లాడుతున్న ఈఈ రాజశేఖర్‌రెడ్డి

నందలూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : సోలార్ రూఫ్‌టాప్ ద్వారా విద్యుత్ బిల్లులు ఆదా అవుతాయని ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం అరవపల్లెలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహం ఆవరణంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ సోలార్‌వల్ల ఉత్పత్తి అయిన విద్యుత్‌ను ఏపీఎస్పీడీసీఎల్ కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. దీనివల్ల వినియోగదారుడికి మేలు జరుగుతుందన్నారు. వీటి ఏర్పాట్ల వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. సబ్సిడీపై సోలార్ ఏర్పాటు చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఈ మురళీధర్‌రెడ్డి, ఏఈ బాలసుబ్రమణ్యం, తహసీల్దారు అమరేశ్వరి, నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతి సర్పంచ్ జంబు సూర్యనారాయణ, ప్రజాప్రతినిధులు అక్కిరెడ్డి మోహన్‌రెడ్డి, గీతాల నరసింహారెడ్డి, మోడపోతుల రాము, ప్రజలు పాల్గొన్నారు.

ముంబై-చెన్నై జాతీయ రహదారిలో రోడ్డు ప్రమాదం


ప్రమాదంలో బొలెరోపై పడ్డ ఇనుప పైపులు, మృతి చెందిన రైతు రాజన్న, జాతీయ రహదారిలో స్తంభించిన ట్రాఫిక్

- ఇనుప పైపులతో వెళ్తున్న లారీని ఢీకొన్న బొలెరో వాహనం
- రైతు మృతి... ఇద్దరి పరిస్థితి ఆందోళనకరం
- జాతీయ రహదారిలో 10 కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ జామ్

ములకలచెరువు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ముంబై-చెన్నై జాతీయ రహదారిలో గురువారం మధ్యాహ్నం ఇనుప పైపులతో వెళ్తున్న లారీని టమోటాలు తీసుకెళ్తున్న బొలెరో వాహనం ఢీకొంది. దీంతో లారీలో ఉన్న ఇనుప పైపులు బొలెరో వాహనం మీద పడడంతో ఓ రైతు మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంతో జాతీయ రహదారిలో ఇరువైపులా 10 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. పోలీసుల కథనం మేరకు... బి.కొత్తకోట మండలం కోటావూరు పంచాయతీ పాత కురవపల్లెకు చెందిన రైతులు బగ్గల రాజన్న (55), రామచంద్ర (60) తాము పండించిన టమోటాలతో బొలెరో వాహనంలో ములకలచెరువు మార్కెట్‌కు వెళుతూ వేపూరికోట పంచాయతీ ఆవులవారిపల్లె క్రాస్ వద్ద హైదరాబాదు నుంచి మధురైకు ఇనుప పైపులు తీసుకెళ్తున్న లారీని ఎదురుగా ఢీకొనడంతో ఇనుప పైపులు బొలెరో వాహనంపై పడ్డాయి. దీంతో రైతు బగ్గల రాజన్న (55) వాహనంలో ఇరుక్కుపోయి మృతి చెందాడు. మరో రైతు రామచంద్ర, డ్రైవర్ గణేష్ తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ నరసింహులు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బొలెరోలో ఇరుక్కుపోయి మృతి చెందిన రైతు, మరో ఇద్దరిని ఎక్స్‌వేటర్ సహాయంతో అతికష్టం మీద బయకు తీయించారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని చికిత్స నిమిత్తం మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. లారీని ఢీకొన్న బొలెరో వాహనం రోడ్డుకు అడ్డంగా ఉండడంతో జాతీయ రహదారిపై రోడ్డుకు ఇరువైపులా 10 కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ స్తంభించి వాహనాలు బారులుతీరి నిలిచిపోయాయి. రోడ్డుకు అడ్డుగా ఉన్న బొలెరో, లారీని పోలీసులు ఎక్స్‌వేటర్‌తో పక్కకు తీయించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరసింహుడు తెలిపారు. కాగా మృతుని కుటుంబీకులు, బంధువులు సంఘటనా స్థలానికి చేరుకుని భోరున విలపించారు.

లారీని పక్కకు తీసేందుకు తప్పని ఇబ్బందులు

భారీ పరిమాణం గల ఇనుప పైపులు తీసుకెళ్తు రోడ్డు ప్రమాదానికి గురై రోడ్డుకు అడ్డంగా నిలిచిపోయిన లారీని పక్కకు తీసేందుకు పోలీసులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. బొలెరో ఢీకొన్న సమయంలో లారీ పక్కకు తప్పించబోయే క్రమంలో ముందు భాగం దెబ్బతిని రెండు చక్రాలు ఊడిపోయాయి. రెండు ఇనుప పైపులు బొలెరో వాహనం మీద పడడం, మరో నాలుగు పైపులు లారీలోనే ఉండిపోయాయి. దీంతో జాతీయ రహదారికి అడ్డుగా ఉన్న లారీని పక్కకు తీసేందుకు వీలు కాలేదు. ఈ నేపథ్యంలో లారీలో ఉన్న మిగిలిన ఇనుప పైపులు ఎక్స్‌కవేటర్‌తో కిందకు దింపారు. లారీని రెండు ఎక్స్‌కవేటర్ల సహాయంతో పక్కకు తీశారు.

టీడీపీ నేత హోటల్ ధ్వంసం

- పోలీసులకు ఫిర్యాదు


దాడిలో ధ్వంసమైన హోటల్ సామగ్రి

పీలేరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): అనుకోకుండా జరిగిన సంఘటనను దృష్టిలో పెట్టుకుని పీలేరు ప్రభుత్వ ఆస్పత్రి సెక్యూరిటీ గార్డు, అతడి కుమారులు, వారి స్నేహితులు తన భర్తను హతమారుస్తామంటూ బెదిరిస్తున్నారని టీడీపీ నేత పులిచెర్ల మహేశ్ సతీమణి రజని గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన భర్త కాలికి తగిలిన గాయానికి చికిత్స కోసం తాను, తన భర్త బుధవారం ఉదయం పీలేరు ప్రభుత్వాస్పత్రికి వెళ్లి కారు పక్కకు పెడుతుండగానే సెక్యూరిటీ గార్డు ధరణి తన భర్తను దుర్భాషలాడడమే కాకుండా తన్నేందుకు కాలు ఎత్తాడని ఆరోపించారు. అదే సమయంలో తన భర్త కారు డోరు తీయడంతో అతను కిందపడిపోయాడన్నారు. అయితే చికిత్స అత్యవసరం కావడంతో తాను తన భర్తను తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి ధరణి వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు స్టేషన్‌కు వెళ్లానన్నారు. ఆ సమయంలో అక్కడే ఉన్న ధరణి, అతడి కుమారులు, వారి స్నేహితులు తనపై దాడి చేసేందుకు ప్రయత్నించారన్నారు. అంతేకాకుండా బుధవారం రాత్రి వారు తమ ఇంటి వద్దకు కొడవళ్లు, ఇనుప రాడ్లతో వచ్చి తన భర్తను చంపేస్తామని బెదిరించారన్నారు. అంతటితో ఆగకుండా స్థానిక హెరిటేజ్ ఫ్యాక్టరీ ఎదుట జీవనోపాధి కోసం తాము ఏర్పాటు చేసుకున్న చికెన్ సెంటర్, హోటల్‌ను పూర్తిగా ధ్వంసం చేశారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనను, తన భర్తను కాపాడాలని ఆమె పోలీసులకు విజ్ఞప్తి చేశారు. తగిన విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని సీఐ యుగంధర్ ఆమెకు తెలియజేశారు.

రైతుల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం కృషి

కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి


మాట్లాడుతున్న కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుమారస్వామి

రాజంపేట టౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : రైతుల సంక్షేమాభివృద్ధికి ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి అన్నారు. గురువారం రాజంపేట బీజేపీ కార్యాలయంలో జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్‌నిధి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, మార్కెట్ సౌకర్యం ఏర్పాటు చేయడం, పిచికారీ మందులు సరఫరా చేయడం ఇలా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమలో డ్రిప్ ఇరిగేషన్ సిస్టం ద్వారా పెద్దఎత్తున పంటలను పండించడం బీజేపీ చొరవేనన్నారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జిల్లా ఇన్‌చార్జి చంద్రమౌళి, బీజేపీ నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జి పోతుగుంట రమేశ్‌నాయుడు, కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్‌చార్జి కిరణ్‌కుమార్, గ్రామ కమిటీల రాయలసీమ ఇన్‌చార్జి శరత్‌కుమార్, క్రిష్ణయాదవ్, మైనార్టీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షబ్బీర్ అహ్మద్, మనోహర్ గౌడ్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పద భూమిలో బోరు తవ్వకం

- అడ్డుకున్న బాధితులు..పోలీసుల ప్రవేశం


వివాదాస్పద భూమిలో బోరులారీని అడ్డుకున్న బాధితులు, సర్దిచెబుతున్న పోలీసులు

మదనపల్లె, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రెండు వర్గాల మధ్య కొన్నేళ్లుగా వివాదంలో ఉన్న భూమిలో బోరు తవ్వకానికి వెళ్లిన వారిని బాధితులు అడ్డుకున్నారు. భూమి తమదిగా చెబుతున్న ఆ వర్గం పోలీసులతో పాటు భూమిలోకి వెళ్లారు. ఈ క్రమంలో బాధితులను అడ్డుకుని, బోరుబండిని వివాదాస్పద భూమిలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. చివరకు బాధితులు ప్రతిఘటించడంతో పోలీసులు సహా వారంతా వెనక్కి వెళ్లాల్సివచ్చింది. బి.కొత్తకోట మండలం బోదలవారిపల్లె వాసులు గుడే వెంకటశివకు, మరొకరి మధ్య ఐదేళ్లుగా భూవివాదం నడుస్తోంది. బి.కొత్తకోట మండలం గోళ్లపల్లె రెవెన్యూ గ్రామం సర్వేనంబరు 697-2లో 4.90 ఎకరాల భూమి వుంది. ఈ భూమిని మదనపల్లెకు చెందిన ముగ్గురు వ్యక్తులకు ప్రభుత్వం డీకేటీ పట్టా ఇచ్చినట్లు చెబుతున్నారు. అనంతరం ఈ భూమిని బోదలవారిపల్లెకు చెందిన ఓ వ్యక్తికి విక్రయించినట్లు స్థానికులు చెబుతున్నారు. అప్పటికే ఉత్తన్న కుమారుడు జి.వెంకటశివ 40ఏళ్లుగా ఆ భూమిని సాగు చేసుకుంటున్నట్లు రెవెన్యూ అధికారుల విచారణలో తేలింది. ఈ మేరకు పీజీఆర్ఎస్‌లో ఇచ్చిన ఫిర్యాదుపై రెవెన్యూ అధికారులు జారీ చేసిన ఎండార్స్‌మెంట్‌లో పేర్కొన్నారు. అయితే తమకు పట్టా ఇచ్చినట్లు చెబుతున్న మదనపల్లెకు చెందిన ముగ్గురు మరొకరికి భూమిని విక్రయిస్తే ఎలా చెల్లుతుందని బాధితులు వాపోతున్నారు. ఇదిలావుండగా, వివాదాస్పద భూమిలో బోరు వేయడానికి ఓ వర్గం, బోరు బండితో గురువారం భూమిలోకి వెళ్లగా బాధితులు అడ్డుకున్నారు. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, మాటల యుద్ధం చోటుచేసుకుంది. ఈక్రమంలో వెంకటశివ వర్గాన్ని పోలీసులు బలవంతంగా పోలీసు జీపులోకి ఎక్కించడానికి ప్రయత్నించగా, అడ్డుకున్నారు. వివాదంలో ఉన్న భూమిలోకి పోలీసులు ప్రవేశించడం ఏంటని ప్రశ్నించడంతో చివరకు అక్కడి నుంచి వారంతా వెళ్లిపోయారు. ఇదిలావుండగా, అసైన్‌మెంట్ పట్టా అన్యాక్రాంతం అయిందనే ఫిర్యాదుతో రెవెన్యూ అధికారులు పీఓటీలో పెట్టినట్లు చెబుతున్నారు. పట్టణానికి చెందిన వ్యక్తులు బోదలవారిపల్లెకు చెందిన రియల్‌ఎస్టేట్ వ్యాపారికి విక్రయించడంతో పోలీసుల సహకారంతో తమపై దౌర్జన్యం చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. వివాదం నేపథ్యంలో అక్కడికి రెవెన్యూ అధికారులు చేరుకుని ఇరువర్గాలకు సర్దిచెప్పడంతో వెనుదిరిగి వచ్చేశారు.

కిడ్నాప్ కేసులో నిందితుల అరెస్టు


నిందితుల అరెస్టు చూపుతున్న ఎస్ఐ

కలకడ, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): యువకుడు తౌనిక్‌అలీ కిడ్నాప్ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. ఆర్థిక లావాదేవీలపై కలకడకు చెందిన తౌనిక్‌అలీని రాయచోటికి చెందిన అతడి బంధువు ఖాజా మంగళవారం కిడ్నాప్ చేసిన విషయం విదితమే. తౌనిక్‌అలీని మట్టుబెట్టాలని ఖాజా అతడి అనుచరులు సుహేల్, షబ్బీర్, అక్రమ్, మహ్మద్‌హుసేన్, ఫాజిల్ సహాయం తీసుకొన్నట్లు తెలిపారు. దీనికోసం బొలెరో వాహనం, రెండు ద్విచక్ర వాహనాల్లో కలకడకు వచ్చి తౌనిక్‌అలీని రాయచోటికి తీసుకెళ్లి దారుణంగా కొట్టినట్లు తెలిపారు. దర్యాప్తు వేగవంతం చేసి మండలంలోని కోన క్రాస్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకుని బొలెరో వాహనం, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను రిమాండు నిమితం వాల్మీకిపురం కోర్టుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

బ్లాస్టింగ్ చేసే గంట ముందు హెచ్చరికలు చేయాలి

- డీడీఎంఎస్ అధికారి కిశోర్‌కుమార్


రైతులు, అధికారులతో మాట్లాడుతున్న డీడీఎంఎస్ అధికారి

ఓబులవారిపల్లె, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : ఏపీఎండీసీలో బ్లాస్టింగ్ చేసే సమయంలో ఒక గంట ముందు హెచ్చరికలు జారీ చేయాలని దీంతో సమీప ప్రాంతాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉంటారని నెల్లూరు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డీడీఎంఎస్) అధికారి కిశోర్‌కుమార్ తెలిపారు. ఏపీఎండీసీ మైన్స్ మంగంపేట పరిధిలో ఉన్న పంట పొలాల్లో పనులు చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నామని అందిన ఫిర్యాదు మేరకు నెల్లూరు డీడీఎంఎస్ అధికారి కిశోర్‌కుమార్ గురువారం ఇక్కడికి వచ్చి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మైనింగ్ వల్ల తమ పంటలకు, పశువులకు ప్రమాదం ఉందని, తమ పొలాల వద్దకు వెళ్లేందుకు కూడా ఇబ్బంది పడుతున్నామని తెలుపగా బ్లాస్టింగ్ చేసే సమయానికి సుమారు గంట నుంచి ఆ పరిసర ప్రాంతాల్లో హెచ్చరికలు చేస్తూ వెళ్లాలని దీనివల్ల ఇటు సంస్థకు అటు ప్రజలకు నష్టం జరగకుండా ఉంటుందని ఆయన ఏపీఎండీసీ అధికారులకు తెలిపారు. రైతుల రాకపోకలకు, వారి భద్రతకు ఆస్తి, ప్రాణ, పంట నష్టాలు జరగకుండా మైనింగ్ నిర్వహించాల్సిన బాధ్యత ఏపీఎండీసీపై ఉందని ఏపీఎండీసీ అధికారులు సుదర్శన్‌రెడ్డి, గోపినాథ్‌లకు తెలిపారు. అలాగే పలు అంశాలను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదికలు అందచేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మంగంపేట గ్రామస్థులు, గునిపాటి చెన్నరాయుడు, గునిపాటి వేణుగోపాల్, కొటారు సుబ్రమణ్యం, పోతుల లక్ష్మీనారాయణ, కొలూరి సుబ్బారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోండి

- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన


నిరసన తెలియచేస్తున్న ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు

రాజంపేట టౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : విశాఖ ఉక్కు పరిశ్రమలో తొలగించిన 2500 మంది కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, సంస్థ ప్రైవేటీకరణను ఆపాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు గాలి చంద్ర, జిల్లా కార్యదర్శి సికిందర్, ఆటోవర్కర్స్ జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు గురువారం రాజంపేట ఆర్‌అండ్‌బీ విగ్రహం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ స్టీలు ప్లాంట్ యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులను అక్రమంగా తొలగిస్తోందని ఆరోపించారు. 1200 మంది పర్మినెంట్ కార్మికులను వీఆర్ఎస్ పేరుతో తొలగించారన్నారు. ఇప్పుడు మరో 3 వేల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించడానికి జాబితాను సిద్ధం చేశారన్నారు. తమ ఉద్యోగాలను రక్షించుకోవడం 12 వేల మంది కాంట్రాక్టు కార్మికులు నిరవధిక సమ్మె చేయాల్సిన స్థితి యాజమాన్యం కల్పించదన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు నరసింహ, మహమ్మద్, సుబ్రమణ్యం, నన్నేసాహెబ్, వెంకటప్ప, వెంకటస్వామి, ఎస్.రమణ, గోవిందు, ఆటో యూనియన్ నాయకులు సాయి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులో చోరీ

దొంగ ఫొటో విడుదల


బ్రాందీ షాపులో చోరీ చేస్తున్న గుర్తు తెలియని వ్యక్తి

సిద్దవటం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని భాకరాపేట సమీపంలో ఉన్న శ్రీకృష్ణ వైన్‌షాపులో జరిగిన చోరీ సంఘటనలో దొంగ ఫొటో విడుదల చేస్తున్నామని, ఎవరైనా ఈ ఫొటో గుర్తు పడితే 9121100581, 9121100584 నంబర్లకు సమాచారం తెలపాలని ఎస్ఐ మహమ్మద్ రఫి తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు...శ్రీకృష్ణ వైన్‌షాపులో జూన్ 2న మద్యం, నగదు చోరీకి గురైంది. చోరీ చేసిన వ్యక్తి ముఖానికి మద్యం, అట్టముక్కలు అడ్డం పెట్టుకుని చాకచక్యంగా చోరీ చేశాడు. సిద్దవటం, భాకరాపేట, పోలీసులైన్ క్రాస్ వద్ద ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించామని ఎస్ఐ వివరించారు.

మూన్నాళ్ల ముచ్చటగా... పెళ్లి బంధం



మాంగల్యం తంతునానేనా.. మమ జీవన హేతునాం. అంటూ వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ మూడు ముళ్లు వేసి.. అగ్ని సాక్షిగా పెళ్లిళ్లు చేసుకుంటున్నా.. అది మూన్నాళ్ల ముచ్చటగా మారుతోంది.. ప్రస్తుతం యువత పెళ్లి జరిగిన నెలల వ్యవధిలో కొందరు.. మరికొందరు పెళ్లి తంతు జ్ఞాపకాలను నెమరు వేసుకునే లోపే బంధాలను తెంచేసుకుంటున్నారు. అయితే వీరు విడిపోవడానికి అంత బలమైన కారణాలు కూడా ఉండటం లేదు. చిన్న చిన్న మనస్పర్థలతో పంతా లకు పోయి ఎవరి దారి వారు చూసుకుంటున్నారు. వీరికి సర్ది చెప్పాల్సిన కొంత మంది తల్లిదండ్రులు తమ బిడ్డలను వెనకేసుకు వస్తుండడంతో కాపురాలు కూలిపోతున్నాయి.

- చిన్నచిన్న కారణాలతో విడిపోతున్న దంపతులు
- పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కుతున్న జంటలు
- జంటలను కలిపేందుకు పోలీసుల యత్నం

కడప (క్రైం), జూన్ 12: పెళ్లి అంటే తెంచు కుంటే తెగిపోయే బంధం కాదు.. జన్మజన్మల బంధం అని పెద్దలు చెబుతారు. అయితే ప్రస్తుత హైటెక్ యుగంలో పెళ్లి బంధం మూన్నాళ్ల ముచ్చటగా మారుతోంది. కాళ్ల పారాణి ఆరకముందు కటీఫ్ చెబుతున్నారు. చిన్న చిన్న కారణాలకే వెనక ముందు ఆలోచించకుండా దంపతులు విడిపోయేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో నిండు నూరేళ్ల అన్యోన్యంగా కలిసి జీవించాల్సిన జంటలు ఎవరి దారి వారిది అన్నట్లు విడిపోతున్నారు. ఇలా ఇటీవల కాలంలో వందల జంటలు ఈ బాట పడుతున్నాయి.

టెక్నాలజీ ఎంత వేగంగా పెరుగు తోందో అంతే వేగంగా నిర్ణయాలు తీసుకుంటు న్నారు. భార్య భర్తల మధ్య అహం.. అపార్థం, అనుమానాలు.. ఒకరిపై ఒకరికి అపనమ్మకా లతో విభేదాలు వస్తున్నాయి. నాలుగు గోడల మధ్య సర్దుకుపోవాల్సిన బంధాలు చాలా వరకు రోడ్డున పడుతున్నాయి. చిన్న సమస్యలకు కూడా భార్యభర్తల మధ్య అగాధం పెరిగి చివ రికి విడిపోయేందుకు సిద్ధమై పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కుతున్నారు. పెద్దలు కుదిర్చిన పెళ్లిళ్లే కాదు...ప్రేమించి పెళ్లి చేసుకున్న వారి పరిస్థితి కూడా మూన్నాళ్ల ముచ్చటగా తయారవుతోంది. క్షణికావేశంలో పంతాలకు పోయి బంధాలను తెంచుకుంటున్న దంపతుల ప్రభావం వారి పిల్లలపై కూడా చూపుతోంది.

ఉమ్మడి కుటుంబాలు లేకపోవడంతో..

ప్రస్తుత సమాజంలో ఉమ్మడి కుటుంబాలు క రువు అవుతున్నాయి. ఉద్యోగాలు, చదువులు, వ్యాపార రిత్యా పెళ్లైన కొత్త జంటలు ఒంటరిగా ఉండాలని కోరుకుంటున్నారు. తల్లిదండ్రులకు, అత్త మామలకు దూరంగా కొత్త కాపురాలు పెడుతున్నారు. దీంతో మంచి చెడు చెప్పే వారు లేక పెళ్లైన కొన్ని రోజులకే భార్యభర్తల మధ్య విబేధాలు వస్తున్నాయి. సర్దుకుపోయి కాపురాలు చేసుకోవాలని చెప్పేవారు లేక పోలీసు స్టేషన్‌ల మెట్లు ఎక్కుతున్నారు.



దంపతులకు కౌన్సెలింగ్ చేస్తున్న సీఐ యల్లమరాజు

కలిపేందుకే ప్రాధాన్యత...



చిన్న చిన్న మనస్పర్థలతో విడిపోయేందుకు పోలీస్ స్టేషన్‌కి వచ్చే దంపతులకు కౌన్సెలింగ్ చేస్తున్నాం. జంటలను కలిపేందుకే సాధ్యమైనంత వరకు ప్రయత్నిస్తున్నాం. ప్రేమించి పెళ్లి చేసుకున్న వారు కూడా పోలీస్ స్టేషన్ గడప ఎక్కుతున్నారు. భార్యభర్తలు సర్దుకుపోతేనే సంసారం సాఫీగా సాగుతుందని నచ్చ చెప్పి పంపుతున్నాం.

-బాల స్వామిరెడ్డి, డీఎస్పీ, కడప మహిళ పోలీస్ స్టేషన్

ప్రేమ పెళ్లిళ్ల పరిస్థితి అంతే...

ఏళ్ల తరబడి ప్రేమించుకోవడం, తరువాత పెద్దలు ఒప్పుకోలేదంటు కొందరు పారిపోయి పెళ్లి చేసుకుంటున్నారు. పెళ్లి అనంతరం వారిజీవనానికి తగినంత సంపాదన లేకపోవడం, రాజీపడి జీవించలేకపోవడంతో దంపతుల మధ్య విబేధాలు తలెత్తుతున్నాయి. ఇలాంటి దారు చిన్నచిన్న ఘటనలను కూడా పోలీసు స్టేషన్ల మెట్లు ఎక్కి, విడిపోయేందుకుసిద్ధమవుతున్నారు. ఇలాంటి వారు ఇటీవల ఎక్కువగా కనబడుతున్నారు.

తైక్వాండోలో సత్తా చాటిన జిల్లా క్రీడాకారులు



పతకాలు సాధించిన విద్యార్థులు

కడపస్పోర్ట్స్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఈ నెల 10, 11, 12 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీ ల్లో కడప జిల్లా ద్వితీ య ఛాంపియన్ షిప్ సాధించిందని తైక్వాండో జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షేక్ నాయబ్‌రసూల్ తెలిపారు. ఇందులో సబ్ జూనియర్, కేడెట్, జూనియర్, సీనియర్స్ విభాగాల్లో జిల్లా నుంచి సుమారు 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వారిలో 12 మంది బంగారు, 14 మంది రజత, 12 మంది కాంస్య పతకాలు సాధించారన్నారు. ఇందులో బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులు ఉత్తరాఖండ రాష్ట్ర హరిద్వార్‌లో ఈనెల 23, 24, 25 తేదీల్లో జరిగే జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. కాగా పతకాలు సాధించిన క్రీడాకారులకు జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు శివశంకర్‌రెడ్డి, ట్రెజరర్ సలీం క్రీడాకారులను అభినందించారు.

దేనేపల్లిలో ఘటనలపై డీఎస్పీ ఆరా



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ

ముద్దనూరు జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండల పరిధి దేనేపల్లి గ్రామంలో జరిగిన వ్యక్తిపై గొడ్డలితో దాడి, మహిళపై లైంగిక వేధింపుల కేసులకు సంబంధించి గురువారం డీఎస్పీ వెంకటేశ్వరరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మంగళవారం దేనేపల్లి గ్రామంలో బోల రామ్మోహనపై గొడ్డలితో జరిగిన దాడి, అదే గ్రామంలో ఓ మహిళపై జరిగిన లైంగిక వేధింపులకు సంబం ధించి పరస్పర ఫిర్యాదుల మేరకు కేసులు నమోదైన విషయం విధితమే. వాటికి సంబంధించి డీఎస్పీ పొలం వద్దకు వెళ్లి ఘట నలకు గల కారణాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో సీఐ దస్తగిరి, ఎస్ఐ మైనుద్దీన్, పోలీసులు పాల్గొన్నారు.

విషద్రావణం తాగిన వ్యక్తి మృతి

కాశినాయన జూన్ 12 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధతో విషద్రావణం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి గురువారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్ఐ యోగేంద్ర వివరాల మేరకు.. మండలంలోని కొండ్రాజుపల్లెకు చెందిన కుమారి రమణయ్య (52)కు వ్యవసాయంలో వరుస నష్టాలు రావడం, మరో వైపు అనారోగ్యం వేధిస్తుండడంతో అప్పులు తీర్చే మార్గంలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ నెల 10వ తేదీ మంగళవారం విషద్రావణం తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి.. అక్కడి నుంచి వైద్యుల సిఫార్సు మేరకు మెరుగైన చికిత్స కోసం కడపకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు.

అతిగా మద్యం తాగి వ్యక్తి మృతి



జమ్మలమడుగు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు మండలంలోని మోరగుడి గ్రామంలో చాకలి అంకాళయ్య (35) అనే వ్యక్తి అతిగా మద్యం తాగి మృతి చెందినట్లు అర్బన్ సీఐ లింగప్ప తెలిపారు. మృతుడు మోరగుడి గ్రామంలో అద్దకపు బట్టీల వద్ద చీరెలకు, నూలు వస్త్రాలకు రంగులు వేసే కూలి పనులకు వెళ్లేవాడన్నారు. గురువారం మద్యం అతిగా తాగి అనారోగ్యాని కి గురవడంతో బంధువులు 108 వాహనంలో జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రికి చేర్చారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

24 గొర్రెలు అపహరణ

దువ్వూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నారాయణ పల్లెలో 24 గొర్రెలు అపహరణకు గురయ్యాయి. ఈమేరకు బాధితుడు సుబ్బరాజు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. పొలంలోని కలం దొడ్డిలో ఉంచిన గొర్రెలను రాత్రివేళ వాహనంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారన్నారు. సీసీ కెమెరాలో ఈ దృశ్యాలు నమోదు అయ్యాయని.. పోలీసులు నిందితులను పట్టుకుని న్యాయం చేయాలని గొర్రెల యజమాని కోరారు.

చెట్టుపడి హెడ్‌కానిస్టేబుల్‌కు గాయాలు

ఖాజీపేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఆంజనేయకొట్టాలు గ్రామం వద్ద గురువా రం చెట్టు విరిగిపడటంతో హెడ్ కానిస్టేబుల్‌కు స్వల్పగాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం మేరకు... బద్వేలు పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మీనరసయ్య వృత్తి నిమిత్తం ఖాజీపేట నుంచి వెళుతుండగా ఆంజనేయకొట్టాలు సమీపంలోకి రాగానే చెట్టు విరిగిపడింది. దీంతో కొమ్మలు ఆయనపై పడటంతో స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే అతన్ని చికిత్స కోసం కడపకు తరలించినట్లు గ్రామస్థులు తెలిపారు.

ఆశా వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలి



కలెక్టరేట్ ఎదుట దీక్షల నుద్దేశించి మాట్లాడుతున్న సుభాషిణి

కడప మారుతీనగర్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఆశా వర్కర్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఏపీ ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.సుభాషిణి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ సంయుక్త ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సుభాషిణి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన హామీల్లో భాగంగా గ్రాట్యుటీ కింద రూ. 1.50 వేలు, మెటర్నిటీ సెలవులు మూడు నెలలుగా ప్రకటించినా ఇంత వరకు జీవోలు జారీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటి వేణుగోపాల్, ఎల్.నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ నాలుగేళ్లగా ఆశా కార్యకర్తలకు పెండింగులో ఉన్న లెప్రసీ మొత్తాన్ని ఇవ్వాలని పలు రూపాల్లో ఆందోళనలు చేపట్టినప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. లెప్రసీ అలవెన్స్ మొత్తం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినప్పటికీ ఆశాలకు ఇవ్వకుండా ప్రభుత్వానికి తిరిగి వెనక్కు పంపించామని అధికారులు చెప్పడం దారుణమన్నారు. తక్షణమే లెప్రసీ మొత్తాన్ని తెప్పించి ఆశాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మరియమ్మ, కల్పన, శాంతమ్మ, నరసమ్మ, అమ్ములు, శోభారాణి, ఏఐటీయూసీ నాయకులు కేసీ బాదుల్లా, చంద్రశేఖర్, మద్దిలేటి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఆత్మాహుతికి యత్నించిన వ్యక్తి మృతి

తిరుపతి(నేరవిభాగం), జూన్ 12(ఆంధ్రజ్యోతి): ఆర్థిక సమస్యలు భరించలేక ఆత్మాహుతికి యత్నించిన కడప జిల్లాకు చెందిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. ఈస్ట్ సీఐ శ్రీనివాసులు వివరాల మేరకు.. కడప జిల్లా చిలమకూరు గ్రామానికి చెందిన నగనూరు వెంకటసుబ్బయ్య(44) తిరుపతి అత్తులూరి ట్రస్టులో గుమాస్తాగా పనిచేస్తున్నాడు. ఆర్థిక, ఇంట్లో సమస్యలతో జీవితంపై విరక్తి చెంది గ్రీన్‌పార్కు అపార్టుమెంటు సమీపంలోని ఖాళీ స్థలంలో మంగళవారం ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. అత్తులూరి ట్రస్టులో పనిచేస్తున్న అతని సమీప బంధువు మేనేజర్ వెంకటేశ్వర్లు విషయం తెలుసుకుని అక్కడకు చేరుకుని మంటలు ఆర్పి 108 ద్వారా తిరుపతి రుయాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. సీఐ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

మాదక ద్రవ్యాల నిరోధానికి సమిష్టిగా కృషి చేద్దాం



ప్రతిజ్ఞ చేస్తున్న యోగ సాధకులు, అధికారులు

కడప క్రైం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్నాథరెడ్డి అన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల నిరోధానికి తమ వంతు కృషి చేస్తామని యోగా సాధకులు, పలు శాఖల అధికారులు, సిబ్బంది ప్రతిన బూనారు. గురువారం ఉదయం శిల్పారామంలో జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ సూచనల మేరకు వన్‌ఎర్త్- వన్ హెల్త్ కార్యక్రమ వేదికపై ఈగల్ (ఎలైట్ యాంటి నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంటు) ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన పోస్టర్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న ఏపీ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ ఎస్.మురళీబాబు, జిల్లా పర్యాటక అధికారి సురేశ్‌కుమార్, మెప్మా పీడీ కిరణ్‌కుమార్, ఈగల్ సిబ్బంది పాల్గొన్నారు.

డీసీసీబీ ఖాతాదారులకు మెరుగైన సేవలు : చైర్మన్



నెఫ్ట్, ఆర్‌టీజీఎస్ ఐఎంపీఎస్ సేవలను ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి

కడప రూరల్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఖాతాదారుల సౌకర్యార్థం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ)లో నెఫ్ట్, ఆర్‌టీజీఎస్‌తో పాటు ఐఎంపీఎస్ సేవలను గురువారం నుంచి అం దుబాటులోకి తెచ్చినట్లు డీసీసీబీ చైర్మన్ ఎం.సూర్యనారాయణరెడ్డి తెలిపారు. గురువారం డీసీసీబీ కార్యాలయంలో బోర్డు మీటింగ్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డీసీసీ బ్యాంకు ఖాతాదారుడు ఒక లక్ష వరకు చెల్లింపును మిగతా బ్యాంకులకు గానీ, డీసీసీబీకి గానీ నిమిషం లోపు చెల్లించే వీలు కల్పించారన్నారు. ఈ అవకాశాన్ని ఖాతాదారులు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీఈవో వెంకటసుబ్బయ్య, ఆప్కాబ్ డైరక్టర్ రాంబాబునాయక్, నాబార్డ్ డీడీఎం విజయ్‌విహారి, ఈసీవో రాజామణి తదితరులు పాల్గొన్నారు.


టీడీపీ తోరణాలు, జెండాలు పీకి కాల్చివేత

- మరోమారు పోలీస్‌స్టేషన్‌కు చేరిన వ్యవహారం



టీడీపీ తోరణాలను రోడ్డు పక్కన పడేసి నిప్పుపెట్టిన దృశ్యం

పులివెందుల, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పులివెందుల రింగురోడ్డులో సర్కిళ్లలో ఉన్న టీడీపీ తోరణాలను, జెండాలను కొందరు యువకులు పీకేసి రోడ్డు పక్కనపడేసినిప్పుపెట్టారు. ఈ వ్యవహారం కాస్త పోలీస్‌స్టేషన్‌కు చేరింది. ఇందుకు సంబంధించి వివరాల్లోకెళితే...గురువారం సాయంత్రం కొంతమంది యువకులు రింగురోడ్డులో టీడీపీ మహానాడు కార్యక్రమం జరిగే సమయంలో తోరణాలు, జెండాలను ఏర్పాటు చేశారు. వీటిని ఇద్దరు ముగ్గురు యువకులు పీకి రోడ్డు పక్కన పడేసి నిప్పుపెట్టి తగులబెట్టారు. దీన్ని మొబైల్‌లో వీడియో చిత్రీకరించి సోషల్ మీడియాలో పెట్టారు. ఈ విషయం టీడీపీ నాయకులకు తెలిసి పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు ఆ యువకులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ఇటీవల కడపలో జరిగిన టీడీపీ మహానాడు కార్యక్రమం సందర్భంగా పులివెందులలోని రింగ్ రోడ్ల కూడళ్లలో ఏర్పాటు చేసిన తోరణాలు, జెండాలు, ఫ్లెక్సీల పీకేసిన ఘటనలో 13 మంది పులివెందుల సబ్‌జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఈ వ్యవహారం జరిగి సమస్య ఇప్పుడిప్పుడే సద్దుమణుగుతున్న సమయంలో కొందరు యువకులు గురువారం తోరణాలు తొలగించి రోడ్డుసైడు పడేసి నిప్పుపెట్టడంతో మళ్లీ సమస్య జఠిలమైంది. ఈ విషయం పోలీసులకు తెలియడంతో ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకొని పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.



పులివెందులలోని రింగురోడ్డు కూడలిలో టీడీపీ జండాలను తొలగిస్తున్న యువకుడు

కూటమి ఏడాది పాలనపై సంబరాలు





చెన్నూరులో సంబరాలు చేసుకుంటున్న నాయకులు, కార్యకర్తలు, వీఎన్ పల్లెలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ శ్రేణులు

కడప మారుతీనగర్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సరిగ్గా సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా గురువారం పలుచోట్ల నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఇందులో భాగంగా నగర ద్వారకానగర్‌లో గల టీడీపీ ఎమ్మెల్యే మాధవీరెడ్డి నివాసం వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోదీ మార్గ నిర్దేశంలో సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ భాగస్వామ్యంతో ఏర్పాటైన ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా తొలి సంవత్సరం పూర్తి చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు గోవర్ధనరెడ్డి, హరిప్రసాద్, నాయకులు జిలానీబాషా, సుబ్బరాయుడు, రాంప్రసాద్‌తో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

దేవునికడప రోడ్డులో గల టీడీపీ ఎన్ఆర్‌ఐ విభాగం షేక్ రహ్మతుల్లా ఆధ్వర్యంలో సీఎం నారాచంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, టీడీపీ నాయకులు చంద్రశేఖర్, అనిల్, షేక్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో..

ప్రజలకు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను పక్కాగా అమలు చేయగల సత్తా సీఎం చంద్రబాబుకే సాధ్యమని టీడీపీ సీనియర్ నాయకుడు ఆలంఖాన్‌పల్లె లక్ష్మీరెడ్డి అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురష్కరించుకుని నగర 49వ డివిజన్ కార్పొరేటర్ జి.ఉమాదేవి ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి మాట్లాడారు.

చెన్నూరులో: కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు చేపట్టడంతో చెన్నూరులో ఆ పార్టీ నేతలు స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. మండల కన్వీనరు కె.విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ జిందాబాద్, చంద్రబాబుకు జై అంటూ పార్టీ పతకాలు చేపట్టి బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రామక్రిష్టారెడ్డి, మైనార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో: కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలో గురువారం టీడీపీ నేతలు సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు నాయకులంతా కలిసి కేకు కట్ చేసి, స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంగిరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి చంద్రఓబుల్‌రెడ్డి టీడీపీ నాయకులు ఆరవేటి చంద్రారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, రాజరెడ్డి సారధిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, విశ్వనాథరెడ్డి, చెంద్రాయుడు, రఘు తదితరులు పాల్గొన్నారు.

వల్లూరులో: మండల కేంద్రమైన వల్లూరు టీడీపీ కార్యాలయంలో సంబరాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నాయకులు రామసుబ్బారెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రామక్రిష్టరెడ్డి, లక్ష్మీరెడ్డి, పలువురు నాయకులు, పుత్తా అనుచరులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో: సుస్థిర ప్రభుత్వంతోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని మండల టీడీపీ కన్వీనర్ బైరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, మండల టీడీపీ రైతు సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డిలు అన్నారు. ప్రభుత్వం ఏర్పాటై ఏడాదిపాలన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఓబయ్యయాదవ్, సర్పంచు ఓబులేసు, మాజీ సర్పంచు రమణారెడ్డి, పాయసంపల్లె వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెండ్లిమర్రిలో సంబరాలు చేసుకుంటున్న కూటమి నేతలు

అక్షరాంధ్రప్రదేశ్‌గా రాణించాలి



చిన్నారులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న దృశ్యం

చెన్నూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ విద్యావంతులై ఆంధ్రప్రదేశ్‌ను అక్షరాంధ్రప్రదేశ్‌గా రాణించాలని మండల కన్వీనరు కె.విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొండపేట గ్రామ అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఆ కేంద్రానికి కొత్తగా వచ్చిన చిన్నారుల చేత మండల కన్వీనరు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ గురమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కడప మారుతీనగర్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఉపాధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో రిటైల్ సేల్స్ అసోసియేట్ డోమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటివ్ కోర్సులకు 3 నెలల ఉచిత శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్‌కుమార్ తెలిపారు. కోర్సుల కింద 30 ఖాళీలున్నాయని, 10వ తరగతి, ఆపై చదివిన 18-30 సంవత్సరాల లోపు గలవారు వివరాలు నమోదు చేసుకుని రిజిస్టర్ చేసుకోవాలన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 25లోగా తమ కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

సోలార్ విద్యుత్‌పై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న ఈఈ

సీకేదిన్నె, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): సోలార్ విద్యుత్‌పై వెండర్లు, వినియోగదారులకు కడప ఆపరేషన్ డివిజన్ పరిధిలోని సి.కె.దిన్నె సెక్షన్ ఆవరణంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆపరేషన్) హరిసేవ్యానాయక్ అవగాహన కల్పించారు. సోలార్ విద్యుత్ వినియోగం ఆవశ్యకతను వివరించారు. ఈ సమావేశంలో డీఈ రామచంద్రారెడ్డి, ఇంజనీర్లు, ఏఈఈలు వేణుగోపాల్‌రావు, శివప్రసాద్‌రెడ్డి, జూనియర్ ఇంజనీర్లు రామకృష్ణ, పురుషోత్తం, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

వేంపల్లె ఈఓగా మాధవరెడ్డి



కె.మాధవరెడ్డి

వేంపల్లె, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): వేంపల్లె ఈఓగా కె.మాధవరెడ్డిని నియమిస్తూ జిల్లా పంచాయతీ అధికారిణి రాజ్యలక్ష్మి ఉత్తర్వులు జారీచేశారు. జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం గ్రేడ్-2 పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఈయనను వేంపల్లెకు బదిలీ చేశారు. ఇక్కడ ఈఓగా పనిచేస్తున్న సుబ్బారెడ్డిని సస్పెండ్ చేయగా మూడు నెలలుగా ఆ పోస్టు ఖాళీగా ఉంది.

సిబ్బంది బదిలీ: వేంపల్లె పంచాయతీలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ హరికృష్ణను మోరగుడి పంచాయతీకి, బిల్‌కలెక్టర్ పద్మావతిని చెన్నూరు గ్రామపంచాయతీకి బదిలీ చేస్తూ డీపీఓ ఉత్తర్వులు ఇచ్చారు. కాగా జమ్మలమడుగులో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులును వేంపల్లె గ్రామ పంచాయతీకి బదిలీ చేశారు.

ప్రగతి పోస్టర్ విడుదల

పులివెందుల, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పులివెందుల డివిజన్ పరిధిలో పశుసంవర్ధక శాఖలో సాధించిన ప్రగతికి సంబంధించి వివరాల పోస్టర్‌ను గురువారం ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి సతీమణి ఉమాదేవి చేతులమీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు డాక్టర్లు మంగేష్, సుబ్బరాయుడు, పారావెట్స్ సురేష్, బాలకృష్ణ, ఇమ్రాన్, నాగానాయక్, వలి పాల్గొన్నారు.

మహోత్సవాలకు ఆహ్వానం

కడప మారుతీనగర్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): నగర అంబాభవానినగర్‌లో వెలసిన భగవాన్ రామగిరి బాబా 162వ గురుపూజ ఆరాధన మహోత్సవాలు ఈ నెల 15 నుండి జరగనున్న దృష్ట్యా ఆ మహోత్సవాలకు తప్పక హాజరు కావాలని బీజేపీ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డిని ఆ సేవా సమితి నాయకులు ఆహ్వానించారు. ఆ మేరకు మహోత్సవాలను పురస్కరించుకుని గురువారం జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కడపలోని భగవాన్ రామగిరిబాబా ఆలయాన్ని ప్రత్యేకంగా సందర్శించారు. దీంతో ఆహ్వాన కమిటి నాయకులు రామగిరిబాబా చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నాయకులు షిండే భాస్కర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి, మాజీ అధ్యక్షులు వంగల శశిభూషణ్‌రెడ్డి, సీనియర్ నాయకులు చలపతి, బొమ్మన సుబ్బరాయుడు, అమర్‌నాధరెడ్డి పాల్గొన్నారు.

అప్పులు తప్ప ఆదాయం లేని ప్రభుత్వం

● సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్



అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలుపుతున్న సీపీఎం నేతలు

కడప సెవెన్‌రోడ్స్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఏడాది పాలన అప్పులు తప్ప ఆదాయం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ విమర్శించారు. గురువారం కడప అంబేద్కర్ సర్కిల్‌లో ఏడాది పాలనపై సీపీఎం కడప నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం నగర కార్యదర్శి ఎ.రామ్మోహన్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సింగల్‌విండో మాజీ అధ్యక్షుడు మృతి



క్రిష్ణారెడ్డి (ఫైల్)

వల్లూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొత్తగాలివారిపల్లెకు చెందిన మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు టక్కోలు రామక్రిష్ణారెడ్డి (క్రిష్ణారెడ్డి) గురువారం మధ్యాహ్నం అస్వస్థతకు గురై మరణించినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు సంతాపం తెలిపారు. పలువురు నేతలు ఆయన భౌతికకాయానికి సందర్శించి ఘననివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. శుక్రవారం అంత్యక్రియలు ఉంటాయని వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

ఇచ్చిన మాట చంద్రబాబు నిలబెట్టుకోవాలి

● ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి

వేంపల్లె, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): కడప స్టీల్‌ప్లాంట్ పనులు జూన్ 12లోపు ప్రారంభమవుతాయని మహానాడులో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని, ఆ గడువు అయిపోయిందని, కొంచెం ఆలస్యమైన ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి డిమాండ్ చేశారు. 2018లో ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమ స్టీల్‌ప్లాంట్ పేరుతో టెంకాయకొట్టి శంకుస్థాపన చేశారు.. పని జరగలేదన్నారు. 2019లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏపీ హైగ్రేడ్ స్టీల్ కార్పొరేషన్ పేరుతో శంకుస్థాపన చేసినా.. పనులు చేపట్టలేదన్నారు. మళ్లీ 2023న ముఖ్యమంత్రి జగన్ రెండవసారి జిందాల్ స్టీల్ వర్క్స్ పేరుతో శంకుస్థాపన చేసి వదిలేశాన్నారు. ఇలా శంకుస్థాపనలకే పరిమితం అయిందన్నారు.

బాలకార్మికులతో పనులు చేయిస్తే చట్టపరమైన చర్యలు

● సీనియర్ సివిల్ జడ్జి బాబాఫక్రుద్దీన్

కడప రూరల్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): బాలకార్మికులతో పనులు చేయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని డీఎల్ఎస్ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి బాబాఫక్రుద్దీన్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కోర్టు ఆవరణంలోని న్యాయసేవాసదన్‌లో బాలకార్మిక వ్యతిరేఖ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు పిల్లలను పనిలో పెట్టుకున్నా, వారితో పనులు చేయించినా ఆరు నెలల నుంచి రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా రూ.20 వేల నుంచి రూ.50 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. ఆర్టికల్ 21ఎ, జోనల్ జస్టిస్ చట్టం 1987, పోక్సో చట్టం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, వన్‌స్టాప్ సెంటర్, జాతీయ న్యాయసేవాధికార సంస్థ తదితర వాటి గురించి తెలియజేశారు.

'సూపర్ సిక్స్' అమలుతో వైసీపీ కనుమరుగు

కడపరూరల్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు తీసుకొచ్చిన సూపర్ సిక్స్ పథకాల్లో ఒక్కొక్కటీ అమలు చేస్తుండడంతో వైసీపీ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని టీడీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు జి.శివశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలోని టీడీపీ లీగల్ సెల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉర్దూ స్కూలులో సంబరాలు

కడపనాగరాజుపేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది సందర్భంగా తల్లికి వందనం, పాఠశాల పునః ప్రారంభం కావడంతో 27వ డివిజన్‌లోని ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, డివిజన్ టీడీపీ నేతలు గురువారం సంబరాలు జరుపుకున్నారు. డివిజన్ టీడీపీ నాయకులు అమానుల్లాఖాన్, తదితరుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

'ఆశాజనకంగా లేని కూటమి పాలన'

కడపసెవెన్‌రోడ్స్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 56 శాతం ఓట్లతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ ఏడాది పాలన ఆశాజనకంగా లేదని, సూపర్ సిక్స్ పథకాలు నత్తనడకన సాగుతున్నాయని సీపీఐ నగర కార్యదర్శి ఎస్.వెంకటశివ విమర్శించారు. స్థానిక 11వ డివిజన్, మృత్యుంజయకుంటలో ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ ఆఫీస్‌లో సీపీఐ శాఖ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

రైతుల పొలాలకే మట్టి వినియోగం

● రాజకీయం చేయడం తగదు ● పాత కడప రైతులు

కడప, కలెక్టరేట్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రైతుల పొలాల్లో సారవంతమైన మట్టి లేక, పంటలు పండక 5 ఏళ్ల నుంచి ఆర్థికంగా చితికి పోయామని, ఇరిగేషన్ శాఖ అనుమతులతో పొలాల్లో ఒండ్రుమట్టిని పంట పొలాలకు తోలుకుంటే రాజకీయం చేయడం తగదని పాత కడప చెరువు ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం పాత కడప చెరువు వద్ద పాత్రికేయుల సమావేశంలో రైతులు నిమ్మకాయల నారాయణరెడ్డి, నాగేశ్వరరెడ్డి, రవిశంకర్ రెడ్డి, విశ్వనాథరెడ్డిలు మాట్లాడారు. రైతుల పొలాల్లో ఒండ్రు మట్టితో భూసారం పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. తమ కష్టాలు తీరుతాయని ప్రభుత్వ జీవో మేరకు మట్టి తోలుకోవడం జరుగుతోందన్నారు. పాత కడప చెరువులో వినాయక చవితి నిమజ్జనాల వల్ల మట్టి పేరుకు పోయిందన్నారు. చెరువులో సామర్థ్యాని కంటే తక్కువ నీరు స్టోరేజ్ వల్ల వ్యవసాయ అవరాలకు ఇబ్బంధులు పడాల్సి వస్తోందన్నారు. నిబంధనలకు లోబడే రైతుల పొలాల్లోకి మట్టిని తోలుకుంటున్నామే తప్పా, తమకు రాజకీయాలకు సంబంధం అంటగట్టడం విచారకరమన్నారు. ఈ సమావేశంలో పాత కడప చెరువు ఆయకట్టు రైతులు మురికి నాటి శ్రీధర్ రత్నాకర్, శ్రీనివాసుల రెడ్డి, సురేష్. వివేకానందరెడ్డి, పట్టాభిరెడ్డి, రవికుమార్, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

పశుసంవర్ధక రంగంలో ప్రగతి

సింహాద్రిపురం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పులివెందుల డివిజన్ పరిధిలో పశుసంవర్ధక శాఖలో సాధించిన ప్రగతికి సంబంధించి వివరాల పోస్టర్‌ను గురువారం విడుదల చేశారు. మండల కేంద్రమైన సింహాద్రిపురంలో పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి చేతుల మీదుగా పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు డాక్టర్లు మంగేష్, సుబ్బరాయుడు, టీడీపీ నాయకులు శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు తొలగింపు



ఆక్రమణలను తొలగిస్తున్న మున్సిపల్ అధికారులు

పులివెందుల రూరల్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పులివెందుల పట్టణంలోని పలు అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు తొలగించారు. గురువారం పట్టణంలోని కడప రోడ్డులో అక్రమ నిర్మాణాల తొలగింపును చేపట్టారు. టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ అజయ్ పర్యవేక్షణలో రోడ్డుకు ఆనుకొని నిర్మించిన నిర్మాణాలను జేసీబీ సహాయంతో తొలగించారు. పలుమార్లు చెప్పి సమయం ఇచ్చినప్పటికీ దుకాణదారులు తొలగించలేదని, ప్రస్తుతం ఉన్నతాధికారుల ఆదేశాలతో తొలగించినట్లు అధికారులు వెల్లడించారు. అర్బన్ ఎస్ఐ నారాయణ, సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

15న ప్రతిభా పురస్కారాలు

కడప మారుతీనగర్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పదవ తరగతి విభాగంలో 2024-25 విద్యాసంవత్సరానికి గానూ అత్యధిక మార్కులు సాధించిన తొగటవీర క్షత్రియ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు ఆ సంఘం నగర అధ్యక్షుడు కళ్యా సుధాకర్, ప్రధాన కార్యదర్శి పల్లా నరసింహారావు వెల్లడించారు. గురువారం స్థానిక ఎర్రముక్కపల్లెలోని ఆ సంఘం నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నగర పాత రిమ్స్‌లోని బీసీ భవన్‌లో ఈ నెల 15న ఆదివారం ఉదయం 10 గంటలకు పురస్కారాల ప్రదానం జరగనున్నట్లు తెలిపారు.

తెలుగు సాహిత్య జ్ఞానపీఠం సినారే

● రెడ్డిసేవా సమితి నాయకులు



సినారే చిత్రపటానికి పూలమాల వేస్తున్న మూల

కడప కల్చరల్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): కవిగా, పరిశోధకునిగా, నాటకకర్తగా, సినీగీతాల రచయితగా, తెలుగు సాహిత్యానికి జ్ఞానపీఠం డాక్టర్ సి.నారాయణరెడ్డి అని రెడ్డి సేవా సమితి నాయకుడు మూల మల్లిఖార్జునరెడ్డి, లెక్కల కొండారెడ్డిలు కొనియాడారు. జ్ఞానపీఠ అవార్డు గ్రహీత ఆచార్య సి.నారాయణరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక రాజీవ్‌మార్గ్ రోడ్డులో గల సేవా సమితి ప్రాంగణంలో వేడుకలు నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో సమితి కార్యవర్గ సభ్యులు చంద్రారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, నరసింహారెడ్డి, చెంచిరెడ్డి, కళాకారుడు ఏపీఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ప్రతిష్ట పెంచేలా చదవాలి



విద్యార్థులకు కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

చెన్నూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో ఇకపై ప్రతిఏటా ఉత్తీర్ణత శాతం పెరిగి, పాఠశాల ప్రతిష్ట పెరగాలని అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటరు నిత్యానంద రాజులు అన్నారు. చెన్నూరు, రామనపల్లె పాఠశాలలను గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు సర్వేపల్లె రాధాక్రిష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంవో వీరేంద్ర, ఎంపీడీవో కిరణ్‌మోహన్, తహసీల్దారు సరస్వతి, ఎంఈవో-2 సునీత, హెచ్ఎం రత్నాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యనారాయణస్వామి కల్యాణం



స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

కడప కల్చరల్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): నగర గడ్డిబజారులో వెలసిన లక్ష్మి సత్యనారాయణస్వామి దేవస్థానంలో గురువారం శ్రీలక్ష్మి సత్యనారాయణస్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు విజయభట్టర్ సారథ్యంలో జరిగిన ఈ తంతును చూసేందుకు పెద్దఎత్తున భక్తులు హాజరయ్యారు. అంతకుముందు ఆలయంలో ఉదయం 5.45 గంటలకు స్వామివారికి మహాసంకల్పం, విశ్వక్సేన ఆరాధన, లక్షతులసి అర్చన, సామూహిక లక్ష్మి విష్ణు సహస్ర నామపారాయణం, సుదర్శన హోమం, మహాపూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. రాత్రి 8 గంటల నుంచి శ్రీవారి గ్రామోత్సవం నిర్వహించారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి



ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన

కడప సెవెన్‌రోడ్స్ జూన్ 12 (ఆంధ్రజ్యోతి): విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్.నాగసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కడప నగరంలోని కలెక్టర్ ఆఫీస్ దగ్గర ఏఐటీయూసీ, కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ విశాఖస్టీల్ ప్లాంట్‌లో పనిచేస్తున్న దాదాపు 3200 మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించారని, వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ సెక్రటరీ కె.సి.బాదుల్లా, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, సుజాత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మండలంలో 4480 మంది అర్హులు

చెన్నూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): తల్లికి వందనం పథకంలో భాగంగా మండల వ్యాప్తంగా 4480 మంది విద్యార్థులు అర్హులుగా, 506 మంది అనర్హులుగా అధికారులు తేల్చారు. అర్హుల జాబితా ఆయా సచివాలయాల్లో అందుబాటులో ఉన్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

ఘనంగా ఏడాది పాలన సంబరాలు

● సంక్షేమ పాలనతో సాగుతున్న కూటమి ప్రభుత్వం ● ఏడాది పాలన సంబరాల్లో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ● కేకులు కట్‌చేసి వేడుకలు జరుపుకున్న కూటమి నాయకులు


ప్రొద్దుటూరులో లింగారెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకుంటున్న నేతలు


జమ్మలమడుగులో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నారాయణరెడ్డి, నేతలు


బద్వేలు టీడీపీ కార్యాలయంలో కేక్‌ను కట్‌చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితేష్‌కుమార్‌రెడ్డి


ఎర్రగుంట్లలో కేక్ తినిపించుకుంటున్న టీడీపీ నాయకులు

ప్రొద్దుటూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. గురువారం కూటమి ప్రజాపాలన ఏడాది పూర్తి అయిన సందర్భంగా స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం దిశగా కూటమి పాలన ఏడాది కాలంగా విజయవంతంగా ముందుకు సాగుతుందన్నారు. పార్టీలు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాకే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి ముందుకు పోతోందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి , టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఈవీ సుధాకర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ వైఎస్ జబీవుల్లా, మున్సిపల్ కౌన్సిల్లర్లు, వంగనూరు మురళీ ధర్ రెడ్డి, కుతుబుద్దీన్, పోసా భాస్కర్, మాజీ సర్పంచ్ మేకల సుబ్బరామయ్య, కాంట్రాక్టర్ నారాయణ రెడ్డి ,దుగ్గిరెడ్డి రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగారెడ్డి ఆధ్వర్యంలో : టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సాయి కుటీర్ రోడ్డులోని ఆయన స్వగృహంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ సంక్షోభంలో వున్న రాష్ట్రాన్ని ప్రగతి బాటలో పయనించేలా సీఎం చంద్రబాబు శక్తి వంచలేకుండా కృషి చేస్తున్నారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేశ్ ల సారథ్యంలో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి పరుగులు తీస్తున్నదన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి మల్లెల లక్ష్మీప్రసన్న, మాజీ ఎంపీటీసీ గురివిరెడ్డి, మాజీ కౌన్సిల్లర్ రామసంజీవరెడ్డి, గోపవరం మాజీ సర్పంచ్ అల్లా బకాష్, ఆవుల దస్తగిరి, లాయర్ గురప్ప, షబ్బీర్, టప్పా బాషా పాల్గొన్నారు.

ఆనందోత్సాహాల మధ్య ఏడాది సంబరం

బద్వేలుటౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికి ఏడాది పూర్తి అయిన సందర్భంగా బద్వేలు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో గురువారం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రితేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకున్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తల మధ్య కేక్‌కట్‌చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేందంలో ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డబుల్ ఇంజిన్ సర్కారుతో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్‌కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ కనుమర్లపూటి ప్రసాద్, శివయ్యస్వామి, ఏసి యన్ డిజిటల్ కేబుల్ చైర్మన్ రాగిమాను ప్రతాప్‌కుమార్, జహంగీర్ బాషా, విజయ్, మల్లికార్జునరెడ్డి, నరసింహనాయుడు, సీనియర్ న్యాయవాది ప్రసాద్, విజయ్ కుమార్, వెంకటయ్య, వెంకటసుబ్బయ్య, రామ్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా గురువారం ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. జమ్మలమడుగు టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి కూటమి నాయకులు క్షీరాభిషేకం చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు , డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ఎర్రగుంట్లలోని టీడీపీ కార్యాలయంలో కూటమి నాయకులు, కార్యకర్తలు గురువారం సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈసందర్భంగా టీడీపీ టౌన్, రూరల్ అధ్యక్షులు సంజీ వరెడ్డి, మోహన్‌రెడ్డిలు మాట్లాడుతూ పింఛన్ నాలుగువేలకు పెంపు, మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ, తల్లికి వందనం కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డికి, టీడీపీ ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డికి వారు శుభాకాంక్షలు తెలిపారు. పెద్దఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

కొండాపురంలో: ఏడాది కూటమి పాలన సందర్భంగా కూటమి నాయకులు స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు శంకర్‌రెడ్డి, పద్మజ, రామసుబ్బారెడ్డి, గోవర్ధన్‌రె డ్డి, బుజ్జి, గిరీష్ పాల్గొన్నారు.

ముద్దనూరులో:కూటమి ఏడాది పాలనలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని టీడీపీ మండల అధ్యక్షుడు చింతా శివరామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం కూటమి ఏడాది పాలన పై కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.. కార్యక్రమంలో కేశవరెడ్డి ,చంద్ర ఓబులరెడ్డి,నాగేశ్వరరావు, బాబురెడ్డి, ఆది(శ్రీకాంత్, మాబు టీడీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

చాపాడులో: చాపాడులోని టీడీపీ కార్యాలయంలో గురువారం కూటమి ప్రభుత్వం సుపరిపాలనకు ఏడాది సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్‌రెడ్డి.. కేసీకెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్‌చైర్మన్ గురివిరెడ్డి, టీడీపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, నారపురెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, గోసుల వీరారెడ్డి, సుబ్బిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సుదర్శన్, రామ్మోహన్, వీరారెడ్డి పాల్గొన్నారు.


కొండాపురం టీడీపీ కార్యాయలంలో కేక్ కట్ చేస్తున్న కూటమి నాయకులు


ముద్దనూరులో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు


చాపాడులో సుధాకర్‌రెడ్డికి కేక్ తినిపిస్తున్న గురివిరెడ్డి

కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రవిచంద్రారెడ్డి



ప్రొద్దుటూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్‌గా రవి చంద్రారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గురువారం ఆయన మున్సిపల్ కార్యాలయం చేరుకొని రిజిష్టర్‌లో సంతకాలు చేశారు. ఈయన (డైరెక్టర్ ఆఫ్ వర్క్సు అండ్ అకౌంట్స్)డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్‌గా బాపట్ల ఆర్ అండ్‌బీ శాఖలో పనిచేస్తూ ఫారెన్‌సర్వీసుపైన డిప్యూటేషన్‌పై ఏడాది కాలం పాటు ప్రొద్దుటూరు కమిషనర్ గా నియమితులయ్యారు. ఈయన గతంలో నంద్యాల, నరసరావు పేట మున్సిపల్ కమిషనర్ గా పనిచేశారు. ఇక్కడ పనిచేసిన కమిషనర్ మల్లికార్జున రిలీవ్ అయ్యి హిందూపురం వెళ్లారు.

ఏడాది పాలనలో ఏమి సాధించారో చెప్పాలి

బద్వేలు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఏ మేరకు అభివృద్ధి సాధించిందో చెప్పాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈశ్వరయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాటాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ వాగ్దానాల అమలులో వైఫల్యం చెందిందన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, మస్తాన్, బాలు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు టౌన్‌లో: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినందున ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని గురువారం సీపీఎం నాయకులు రాజీవ్‌సర్కిల్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి సత్యానారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిందని, ఎన్నికల హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడంలేదన్నారు. 12వ తేదీలోపు స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభిస్తామని మహానాడులో ప్రకటించారని, ఇంతవరకు దాని గురించి ఎటువంటి ప్రస్తావన లేదన్నారు.ఐ కార్యక్రమంలో శేఖర్, చెన్నారెడ్డి, శ్రీను, నారాయణ, సుబ్బరాయుడు, రాములమ్మ, విశ్వనాథ్ పాల్గొన్నారు.

వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు కృషి చేయాలి


అంజుమన్ అహలే కమిటీ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న వీఎస్ ముక్తియార్

ప్రొద్దుటూరు టౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు అంజుమన్ అహలే ఇస్లాం నూతన కార్యవర్గం కృషి చేయాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. గురువారం నజురుల్లాషా దర్గా మైదానంలో అంజుమన్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవ జన్మను సార్థకత చేసుకోవడానికి సేవాగుణం అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా వీఎస్ ముక్తియార్, కార్యదర్శి ఖురేషి ఇలియాస్, ఉపాధ్యక్షుడు బొల్లవరం బాష, మహమూద్, కోశాధికారి వల్లూరు ఖాదర్‌వల్లి, సహాయ కార్యదర్శి బాబాబాష, నజీర్, సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన వీఎస్.ముక్తియార్‌ను టీడీపీ నాయకులు, ముస్లిం మైనార్టీలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీఎం సురేష్‌నాయుడు మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ ముస్తాక్ అహ్మద్, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, ఈవీ సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి, కౌన్సిలర్ కమాల్‌బాష, దాదాపీర్, జిలానీబాష, అబ్దుల్ లతీఫ్, రిటైర్డు ఐజీ ఇక్బాల్, ఖాజీ ఇనాయతుల్లా, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, ఆయూబ్‌ఖాన్, ఖలీల్ పాల్గొన్నారు.

తైక్వాండోలో పోరుమామిళ్ల క్రీడాకారుల ప్రతిభ

పోరుమామిళ్ల, జూన్ 12 (ఆంధ్రజ్యోతి):అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఈ నెల 10, 11, 12 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో పోరుమామిళ్ల క్రీడాకారులు ప్రతిభను చూపి ఐదు బంగారు పతకాలు, ఏడు రజత పతకాలు, ఐదు కాంస్యపతకాలు సాధించారని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు. నబీస్, తారక్, అఫ్రీజ్, మాధవీ లత, తస్లిమాలు బంగారు పతకాలు సాధించి ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్‌లో జరిగే జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించారన్నారు. హుసేన్, అబుబకర్, హఫీజ్, నయీం, తాజిన్ . ఫర్హన్, తస్లికా రజత పతకాలు, హజీజ్, ఫ్రీనిజ్, ఫయూబ్, లోక్షిత కాంస్యపతకాలు సాధించరన్నారు.

రేపు భక్త వీరాంజనేయస్వామి తిరునాళ్లు

ఖాజీపేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): తవ్వారుపల్లె గ్రామంలో భక్తవీరాంజనేయస్వామి తిరుణాళ్ల శనివారం నిర్వహించనున్నారు. 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామోత్సవం, బండలాగుడు పోటీలు నిర్వహించనున్నారు. మొదటి బహుమతి రూ.40 వేలు, రెండవ బహుమతి రూ.30 వేలు, మూడో బహుమతి రూ.20 వేలు, 4వ బహుమతి రూ10 వేలు, మరో మూడు బహుమతులను అందజేయనున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions from my client M/s Shriram Finance Ltd., Porumamilla Branch, I issue this public notice as follows : **Shiak Mullapalli Chinna Hussain Bi** W/o Khajavalli, R/o Eguva Ramapuram Village and Post, Kalasapadu Mandal, Kadapa District has applied for loan to our firm and after going through documents of her right over the below mentioned property, my client-firm decided to grant loan to her. If anybody has got any righ/possession and title over the property or if any litigation is pending in any Court of Law, it shall be brought to the notice of my client, with documentary proof, within A Week from the date of this notice, failing which my client will disburse the loan amount. Any objections received after five days, they will not be taken into account. **Particulars of Property :** Kadapa District, Kadapa Registration District, Badvel sub-District, Eguva Ramapuram Panchayat, Kothakota Village fields - sy.No. 504, Ac 0.12 1/4 cents out of Ac. 2.18 cents out of Ac. 2.68 cents **Boundaries :** East - Site of Shaik Rahamat Bi, West - Rastha, North - Road, South - Land of Shaik Balayapalli Mabuvalli & Shaik Balayapalli Pedda Masthan **Measurements :** East-West : Northern Side - 114 ft. or 34.74 Meters, southern side - 115 ft.. or 35.05 meters. North - South : Eastern Side - 51 ft. 10 Inches or 15.57 Meters, Western side - 42 ft.. or 12.80 meters. Totalling to Ac. 0.12 1/4 cents or 592.21 Sq. Yards


P.RAJESWARA RAO
ADVOCATE, BADVEL.

డీసీసీబీ చైర్మన్‌కు ఘన స్వాగతం



అట్లూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): అట్లూరు మండలంలోని వేమలూరు గ్రామ ప్రజలు డీసీ సీ బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారా య ణరెడ్డికి గురువారం ఘన స్వాగతం పలికారు. డీసీసీ బ్యాంకు చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేప ట్టి తన సొంతూరుకు రావడంతో గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. తనకు ఈ పదవి లభించినందుకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యేవిజయమ్మ, యువ నాయకుడు రితీష్‌రెడ్డి, జిల్లాలోని ఎమ్మెల్యేలు, మంత్రు లకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మల్లిఖార్జు నరెడ్డి, రెడ్డయ్య, వెంకటసుబ్బయ్య, గురుప్రసాద్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సం ఘం ఉపాధ్యక్షుడు కొత్తపి మునిరెడ్డి, మండల ఉపా ధ్యక్షులు అమర్‌నాథరెడ్డి, గోపా ల్‌రెడ్డి, మండల యువ నాయకులు ఉన్నారు.

ప్రజలకు సేవ చేస్తే ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుంది


ఎంపీడీవోను సన్మానిస్తున్న వివిధ శాఖల అధికారులు

బ్రహ్మంగారిమఠం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ ధర్మంలో ప్రజలకు సేవ చేస్తూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తే వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఎంపీపీ వీరనారాయణరెడ్డి తెలిపారు. గురువారం బ్రహ్మంగారిమఠం మండల పరిషత్ సభాభవనంలో ఎంపీడీవో వెంగమునిరెడ్డి అట్లూరు మండలానికి బదిలీపై వెళుతుండడంతో ఆయనకు ఘనంగా శాలువా, పూలమాలతో వీడ్కోలు పలికారు. అనంతరం బదిలీపై వెళుతున్న ఎంపీడీవో టి.వెంగమునిరెడ్డి మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం లో అధికారులు, ప్రజలు తమకు ఎంతో సహాయ సహకారాలు అందించారన్నారు.

అనాథలకు అందిస్తున్న సేవలు అమోఘం

కాశినాయన జూన్12(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓబుళాపురం సమీపంలోగల వివేకానంద సేవాశ్రమంలో అనాథలకు, నిరాశ్రయులకు నిర్వాహకులు రామక్రిష్ణారెడ్డి వారి సతీమణి రామతులసి అందజేస్తున్న సేవలు అమోఘమని కడప ట్రాన్స్‌కో ఎస్‌ఈ రమణ పేర్కొన్నారు. గురువారం కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవాసంఘం తరుపున ఆశ్రమానికి రూ.53వేల విలువైన ఇన్వెస్టరు, ఫ్యాన్లు, ఆశ్రమానికి ముళ్లకంచ తదితర వస్తువులు అందజేశారు. కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు కే.రమేష్, ప్రదాన కార్యదర్శి నాగశేషారెడ్డి, భరణి క్రిష్ణ తదితరులతో కలిసి ఎస్‌ఈ రమణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈఈ నాగరాజు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు .బ్రహ్మానందరెడ్డి, నరసింహ, డీఈఈ రవిచంద్ర పాల్గొన్నారు.

పాత పాఠశాలలోనే పిల్లలను కొనసాగించాలి

● కల్లూరు దళితవాడ, లింగారెడ్డినగర్ విద్యార్థుల, తల్లిదండ్రుల నిరసన


నిరసన తెలుపుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

ప్రొద్దుటూరు టౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): తమ పిల్లలను ప్రస్తుతం ఉన్న పాఠశాలలోనే కొనసాగించాలని మోడల్ స్కూల్ పేరుతో ఇతర పాఠశాలలో విలీనం చేయడం తగదని కల్లూరు, లింగారెడ్డినగర్ విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్లూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, లింగారెడ్డినగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఆ మేరకు గురువారం నిరసన వ్యక్తం చేశారు. కల్లూరు దళితవాడ పాఠశాలలో 25 మంది విద్యార్థులు ఉండగా 3, 4, 5 తరగతులను మోడల్ స్కూలులో విలీనం చేశారు. దీంతో విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలను ప్రస్తుతం ఉన్న పాత పాఠశాలలోనే కొనసాగించాలని, మోడల్ స్కూల్‌లో విలీనం చేస్తే పిల్లలను బడికి పంపించేది లేదని స్పష్టం చేశారు. లింగారెడ్డినగర్ ప్రాథమిక పాఠశాలకు చెందిన 3, 4, 5 తరగతుల విద్యార్థులను విరాట్‌నగర్ మోడల్ పాఠశాలలో విలీనం చేశారు. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. తమ పిల్లలను ప్రస్తుతం ఉన్న పాఠశాలలోనే కొనసాగించాలని విద్యాశాఖాధికారులను కోరారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి


మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న పాఠ్యపుస్తకాల డైరెక్టర్ మధుసూదన్‌రావు

ప్రొద్దుటూరు టౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యమైన భోజనం అందించాలని పాఠ్యపుస్తకాలు, విద్యాకానుక డైరెక్టర్ మధుసూదన్‌రావు పేర్కొన్నారు. బుధవారం అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూలులో మధ్యాహ్న భోజనంను ఆయన తనిఖీ చేశారు. స్వయంగా భోజనం చేసి మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. సన్నబియ్యం పంపిణీ చేసినందున పిల్లలు ఎలా తింటున్నారని ప్రధానోపాధ్యాయురాలిని అడిగారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం వడ్డించాలని వంట వండేవారు పరిశుభ్రంగా ఉండడమేకాక వంట పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పాఠ్యపుస్తకాలు, విద్యాకానుక సామగ్రిని పరిశీలించారు. పుస్తకాలు, విద్యాసామగ్రి పాఠశాలలకు పంపిణీ చేశారా లేదా అని అడిగారు. సన్నబియ్యం, పాఠ్యపుస్తకాల వివరాలను క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. పుస్తకాలు తక్కువ ఉంటే తమ దృష్టికి తెస్తే వీలైనంత త్వరగా పంపుతామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో శోభారాణి, అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూలు హెచ్‌ఎం గీత, పీఆర్‌సీలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం


విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న ఎంపీడీవో వీరకిశోర్

చాపాడు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న పాఠశాలల విద్యార్థులకు సన్నబియ్యంతో నాణ్యమైన భోజనాన్ని పెడుతున్నట్లు ఎంపీడీవో వీరకిశోర్ తెలిపారు. చాపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం వీరకిశోర్, ఎంఈవోలు రవిశంకర్, వంశీకృష్ణ తనిఖీ చేశారు. సన్నబియ్యంతో తయారు చేసిన భోజనం, కోడిగుడ్ల వంటలను వారు తిని బాగుందని చెప్పారు. హెడ్మాస్టర్లు మెనూ తప్పకుండా పాటించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నాణ్యమైన భోజనాలు పెడుతున్నట్లు వారు తెలిపారు. ఆ పాఠశాల హెడ్మాస్టర్ వెంకటలక్ష్మిని అడిగి విద్యార్థుల సంఖ్యను తెలుసుకున్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం


మోడల్ ప్రైమరీ స్కూలు వద్ద మాట్లాడుతున్న ఏఎంవో భాస్కర్

పోరుమామిళ్ల, జూన్ 12 (ఆంధ్ర జ్యోతి): ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దామని ఎల్‌ఎఫ్‌ఎల్ హెడ్మాష్టరు బీవీ సుబ్బారావు, ఏఎంవో భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలో ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభమైన సందర్భంగా సర్వశిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న ఏఎంవో విజయభాస్కర్, పోరుమామిళ్లలోని మోడల్ స్కూలును సందర్శించారు. ఈ సందర్భంగా బదిలీపై వచ్చిన ఎల్‌ఎఫ్‌ఎల్ హెడ్మాస్టరు సుబ్బారావును, ఏఎంవోను పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అబ్దుల్‌సత్తార్ తదితరులు సన్మానించారు. ఈ సందర్భంగా ఏఎంవో భాస్కర్ మాట్లాడుతూ ఈ ఏడాది నుంచి ఎంపీపీఎస్ మెయిన్ స్కూలు, పోరుమామిళ్ల మోడల్ ప్రైమరీ స్కూలుగా అప్‌గ్రేడ్ అయిందని ఉపాధ్యాయులుందరూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించా లన్నారు.

తల్లికి వందనం జాబితాను సరిచూసుకోండి

పోరుమామిళ్ల, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం విద్యార్థుల తల్లిదండ్రులకు తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా మంజూరైన నిధుల జాబితా వివరాలను పరిశీలించుకోవాలని పోరుమామిళ్ల 3వ సచివాలయం పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవరెడ్డి తెలిపారు. పోరుమామిళ్ల 3వ సచివాలయ పరిధిలో 514మంది ఎలిజబుల్ జాబితాలో ఉన్నారని 141మంది జాబితాలో లేరని ఇందుకు సంబంధించి తప్పు ఒప్పులుంటే సరిచేసుకోవాలన్నారు. కార్యాలయంలో సంప్రదించి వివరాలు తెలుసుకోవాలన్నా రు.

ఆంక్షలు లేకుండా తల్లికి వందనం ఇవ్వండి

ప్రొద్దుటూరు టౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఎటువంటి ఆంక్షలు లేకుండా విద్యార్థులందరికి తల్లికి వందనం అమలు చేయాలని ప్రగతిశీల విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు, ఎన్‌డీఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్, తెలుగు రాష్ట్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయరాజ్‌లు పేర్కొన్నారు. గురువారం వారు విలేకర్లతో మాట్లాడుతూ 1 నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రతి విద్యార్థికి రూ.15 వేలు చెల్లించనున్నట్లు ఎన్నికల్లో హామీ ఇచ్చిందని నేడు విద్యార్థులకు రూ.13 వేలు చెల్లిస్తామని చెప్పడం దారుణమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్-6 హామీ మేరకు ప్రతి ఇంటిలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అందరికి ఒక్కొక్కరికి రూ.15 వేలు చెల్లించాలని కోరారు. ప్రభుత్వం అలాచేయ కుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని పేర్కొన్నారు.

పూజా స్కూలును ప్రభుత్వ నిర్వహణలోకి తీసుకోవాలి

ప్రొద్దుటూరు టౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చౌడూరులో ఉన్న పూజా ఇంటర్నేషనల్ స్కూలును ప్రభుత్వంలోకి తీసుకోవాలని విద్యార్థి, ప్రజాసంఘాల నాయకులు గురువారం తహసీల్దారు కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, రాయలసీమ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రంగనాయకులు మాట్లాడుతూ గొప్ప ఆశయంతో డాడీహోం వ్యవస్థాపకుడు రాజారెడ్డి పూజా ఇంటర్నేషనల్ స్కూలును ఏర్పాటు చేశారన్నారు.

విద్యార్థుల బస్‌పాస్‌లు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోండి

బద్వేలు రూరల్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పాఠశాలలు, కళాశాల్లో చదివే గ్రామీణ ప్రాంత విద్యార్థులు బస్ పాస్‌ల కోసం ఆన్‌లైన్ ఏపీఎస్‌ఆర్టీసీపాస్.ఇన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని ఆర్టీసీ డీఎం నిరంజన్ తెలిపారు. కళాశాలల్లో చదివే విద్యార్థులు దరఖాస్తుపై కళాశాల ప్రిన్సిపాల్‌తో ధృవీకరించి సంబంధిత డిపో కార్యాలయానికి దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, 10వతరగతి మార్కులిస్టు జిరాక్స్ కాపీ జత చేసి ఫోను నెంబరు నమోదు చే యాలన్నారు. విద్యార్థులు బస్‌పాస్ కోసం బస్‌స్టేషనుకు రాకుండా పాఠశాల సిబ్బంది వచ్చి తీసుకువెళ్లవచ్చన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా పనిచేయండి

ప్రొద్దుటూరు , జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా ఉప వైద్య శాఖాధికారి డాక్టర్ శివప్రసాద్ పిలుపు నిచ్చారు. గురువారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా . శివప్రసాద్ మాట్లాడుతూ క్షయ వ్యాధి రెండు వారాలు మించి దగ్గు రావడం, బరువు తగ్గిపోవడం ఈ వ్యాధి లక్షణమన్నారు. ఈ వ్యాధిని పూర్తి స్థాయిలో నివారించవచ్చన్నారు.